

# మనం
## ఖమ్మం
## భద్రాద్రి కొత్తగూడెం

www.manamepaper.com | మంగళవారం | 03 | ఫిబ్రవరి | 2026 | పేజీలు :17


## ఏసీబీ వలలో తూనికల కొలతల అధికారి



**ఖమ్మం, ఫిబ్రవరి 2(మనం న్యూస్):** జిల్లా తూనికల కొలతల అధికారి బక్కురీ ప్రవీణ్ కుమార్ ఏసిబి వలలో చిక్కుకున్నారు. ఒక వే బ్రిడ్జ్ కు సర్టిఫై చేసేందుకు లైసెన్స్ రిపేరర్ వద్ద లంచం డిమాండ్ చేసి ఏసిబి అధికారులకు చిక్కాడు. ఏసీబీ డిఎస్పి వై.రమేష్ సోమవారం సాయంత్రం జిల్లా తూనికలు కొలతల అధికారిని అదుపులోకి తీసుకున్నారు. జిల్లాలో కొందరు రిపేరర్స్ పెట్రోల్ బంక్ లలో, సూపర్ మార్కెట్ తదితర చోట లైసెన్స్ రిపేరర్స్ పనులు చేస్తారు. వాటిని జిల్లా అధికారి ధృవీకరించల్సి ఉంటుంది. రిపేరర్ పని చేసిన వేబ్రిడ్జి సర్టిఫై చేయడానికి జిల్లా తూనికల కొలతల అధికారి పది వేలు డిమాండ్ చేశారు. అయిదు వేలకు బేరం కుదుర్చుకున్నారు. బాధితుడు ఏసిబి అధికారులను ఆశ్రయించడంతో వారు వల వేసి పట్టుకున్నారు. నిందితుడిని వరంగల్ కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఏసిబి డిఎస్పి తెలిపారు.

# పదేళ్లు పత్తా లేరు.. ఇప్పుడొచ్చి దండాలా...

**– పేదోళ్లకు రేషన్ కార్డు ఇవ్వనోళ్ళు.. ఓట్లడిగేందుకు ఏ ముఖం పెట్టుకొస్తున్నారు?**
**– మిమ్మల్ని ముంచింది 'కారు' సర్కారు.. గట్టెక్కించేది 'హస్తం' ప్రభుత్వమే!**
**– ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచార హోరులో గులాబీ నేతలపై మంత్రి పొంగులేటి నిప్పులు!**

**ఖమ్మం, ఫిబ్రవరి 2(మనం బ్యూరో):**
పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి.. ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్ముదామా? పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు వేయాలా? అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గులాబీ నేతలపై విరుచుకుపడ్డారు. సోమవారం ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2, 22, 23, 24, 26, 27వ వార్డుల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఆయన ప్రసంగం ఆద్యంతం వాడివేడిగా సాగింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.



**గాలి మోటార్ల నాయకులకు.. గల్లీ కష్టాలేం తెలుసు?**

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తనదైన శైలిలో సెటైర్లు వేశారు. నాడు ఫామ్ హౌస్లకే పరిమితమై, గాలి మోటార్లలో తిరిగిన నాయకులకు.. ఈ గల్లీల్లో డ్రైనేజీలు పొంగుతుంటే, ఇళ్లు మునుగుతుంటే ఏనాడైనా కనిపించాయా? అని నిలదీశారు. రాజీవ్ గృహకల్ప వాసులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని వారు, ఇవాళ ఎన్నికల కోసం కొత్త నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ 17లో..

## తగ్గని రెబల్స్

**ప్రధాన పార్టీలకు వణుకు**
**నేడు ఉపసంహరణకు గడువు**
**'గూడెం'లో సిపిఐ, టిడిపి దోస్తీ**

**ఖమ్మం, ఫిబ్రవరి 2(మనం బ్యూరో):**
సోమవారం సాయంత్రం వరకు రెబెల్స్ బెడద తగ్గలేదు. మంగళవారం నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉండడంతో ప్రధాన పార్టీలు ఇంకా రెబల్స్‌ను బతిమిలాడుతూనే ఉన్నాయి. అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్‌ను రెబల్స్ వణికిస్తున్నారు. నేడు బి ఫామ్ అందిన వారితో మాత్రమే స్పష్టత వచ్చే అవకాశముంది. కొత్తగూడెంలో కాంగ్రెస్, సిపిఐ పొత్తు విచ్చిన్నమైనట్లు తెలుస్తోంది. టిడిపితో కలిసి పోటీ చేస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ప్రకటించారు. అభ్యర్థులనూ ప్రకటించారు.

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ నేటితో ముగియనుంది. సోమవారం రాత్రి వరకూ రెబల్స్‌ను కాంగ్రెస్ నేతలు బుజ్జగించారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు మంగళవారం నడుచుకుని ఉపసంహరించుకుంటారా లేదా అన్నది తేలనుంది. ఆదివారం జిల్లాలో పర్యటించిన రాష్ట్ర మంత్రి, కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌ఛార్జి కొండా సురేఖ రెబల్స్‌నుద్ధేశించి మాట్లాడుతూ అందరికీ న్యాయం జరుగుతుందని, అధిష్టానం నిర్ణయం మేరకు నడచుకోవాలని, సమన్వయంతో పని చేసి విజయం సాధించాలని పిలుపునిచ్చారు. పార్టీ గీత దాడితే చర్యలు తప్పవని హెచ్చరించినా ఆయా మున్సిపాలిటీల్లో పోటీగా నామినేషన్లు వేసిన వారు ఎక్కడా వెనుకంజ వేసినట్లు కనిపించలేదు. బుజ్జగింపుల పర్వం నడుస్తూనే 17లో..

# ప్రాజెక్టుల భూసేకరణ పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్ష**



**ఖమ్మం, ఫిబ్రవరి 2(మనం బ్యూరో):** అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులు ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో ప్రాజెక్టుల భూసేకరణ, రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జ్, ఎన్నెస్పీ భూముల ఫెన్సింగ్, సింథటిక్ ట్రాక్, వెలుగుమట్ల, రోప్ వే, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు తదితర అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మిగులు భూసేకరణ వెంటనే పూర్తిచేయాలన్నారు. యాతలకుంట కు సంబంధించి మిగులు భూసేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భూసేకరణకు సంబంధించి చెల్లింపులకై చర్యలు వేగం చేయాలన్నారు. డిజిపిఎస్ సర్వే పూర్తి చేయాలన్నారు. గ్రామసభలకు ఇరిగేషన్ ఈ ఈ లు హాజరవ్వాలన్నారు. అత్యంత ప్రాధాన్యతగల ప్రాజెక్ట్ అని కలెక్టర్ అన్నారు. మున్నేరు, పాలేరు ప్రాజెక్ట్ కు సంబంధించి సర్వే జరుగుతుందన్నారు. రిటైనింగ్ వాల్ కు సంబంధించి భూ సేకరణ పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. 17 కి.మీ. ల వాల్ నిర్మాణానికి గాను 9 కి.మీ. మేర నిర్మాణం పూర్తయిందన్నారు. మిగులు భూ సేకరణలో 60 శాతం భూ యజమానులు పనులకు అంగీకారం తెలిపారని, ఆ ప్రదేశాల్లోనూ పనులు చేపట్టి పూర్తిచేయాలన్నారు. లక్ష క్యూబిక్ మీటర్ల మెటీరియల్ 5 కి. మీ. మేర వాల్ నిర్మాణానికి సిద్ధం చేశామన్నారు. ప్రొటెక్షన్ వాల్ ప్రక్కన 30 ఫీట్ల రోడ్ వస్తుందని, నగర పరిధిలో వ్యూ పాయింట్ కు ఆలోచన చేయాలన్నారు. కేబుల్ బ్రిడ్జ్ కు సంబంధించి 75 శాతం పనులు పూర్తయినట్లు కలెక్టర్ తెలిపారు. జూన్ కల్లా పూర్తి నిర్మాణం జరిగేలా కార్యాచరణ చేయాలన్నారు. షాపులు కోల్పోయిన వారికి వెండర్స్ జోన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నెస్పీ భూముల ఫెన్సింగ్ పాలేరు రిజర్వాయర్ నుండి వివి పాలెం వరకు 50 కి.మీ. మేర చేయాల్సివుండగా, ఇప్పటికీ 17లో..

మనం



# ఖమ్మం

ఖమ్మం కార్పొరేషన్- ఖమ్మం అర్బన్ - రఘునాధపాలెం




## త్రివేణి స్కూల్ ఎన్సిసి ఆఫీసర్ శ్యాంసింగ్ కి పదోన్నతి

**ఖమ్మం, ఫిబ్రవరి 2(మనం న్యూస్):** ఖమ్మం పట్టణంలో త్రివేణి పాఠశాలకు చెందిన, అసోసియేట్ ఎన్సిసి ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న శ్యాంసింగ్ కి థర్డ్ ఆఫీసర్ నుంచి సెకండ్ ఆఫీసర్ గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా 11(టి) బెటాలియన్ కార్యాలయంలో నిర్వహించిన ర్యాంక్ సెర్మని కార్యక్రమంలో కమాండింగ్ ఆఫీసర్ , కల్నల్ ఖిఓ భద్ర మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నవీన్ యాదవ్ యాదవ్ కలిసి శ్యాంసింగ్ భుజాలపై షోల్డర్ స్టార్స్ ను అధికారికంగా ధరింపజేశారు. ఈ కార్యక్రమం సైనిక సాంప్రదాయాలు క్రమశిక్షణతో అత్యంత గౌరవప్రదంగా నిర్వహించబడింది . శ్యాంసింగ్ గారు ఎన్సిసి క్యాడేట్ల శిక్షణలో క్రమశిక్షణ, దేశభక్తి,నాయకత్వ లక్షణాల అభివృద్ధికి, అంకితభావంతో సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ఈ పదోన్నతి లభించడం గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా త్రివేణి ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ తోటి పి ఈ టి మిత్రుడు సెకండ్ ఆఫీసర్ గా పదోన్నతి పొందడం మాకు, మా సంస్థకు,చాలా గర్వంగా ఉందని తెలియజేశారు. స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం శ్రేయోభిలాషులు సెకండ్ ఆఫీసర్ శ్యాంసింగ్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

## సీనియర్ జర్నలిస్ట్ వంగూరి ఈశ్వరికి పరామర్శ



**ఖమ్మం, ఫిబ్రవరి 2(మనం న్యూస్):** ఖమ్మం నగరంలోని ఓ ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ వంగూరి ఈశ్వరిని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా(డబ్ల్యూజేఐ) ప్రతినిధులు సోమవారం పరామర్శించారు. ఇటీవల ఆమె అనారోగ్యానికి గురి కావడంతో వైద్యులు ఆపరేషన్ చేశారు. విషయం తెలుసుకున్న యూనియన్ ప్రతినిధులు, ఆసుపత్రికి వెళ్ళి ఆమెను పరామర్శించారు. అధైర్య పడొద్దని ధైర్యం చెప్పారు. ఆసుపత్రి వైవైద్యులు, యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో కన్వీనర్లు యెన్నెబోయిన శ్రీనివాస రావు, ఎం.ఎ అన్సార్ పాషా, ఎన్. రామకృష్ణ, అమరనేని రామకృష్ణ, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు ఎనిగళ్ళ శ్రీనివాస రావు, జాబిశెట్టి కుటుంబ రావు, బొడ్డు పల్లి రవీందర్, ప్రభాస్ తదితరులు వున్నారు.

## డిపిఆర్ఓ గౌస్ పాషాని కలిసిన డబ్ల్యూజేఐ ప్రతినిధులు



ఖమ్మం జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్వో) ఎం.ఎ గౌస్ పాషాని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ప్రతినిధులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన పరిధిలోని జర్నలిస్టుల సమస్యలపై చర్చించి, పరిష్కారానికి సహకరించాలని కోరారు.

# ప్రజా దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి..

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్



**ఖమ్మం, ఫిబ్రవరి 2(మనం బ్యూరో):** ప్రజల దరఖాస్తులను అధికారులు ప్రాధాన్యత నిచ్చి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా చింతకాని మండలం లచ్చగూడెం గ్రామం నుండి డి. సుజాత ఉపాధి కొరకు స్వీపర్ పోస్ట్ ఇప్పించగలందులకు దరఖాస్తు చేయగా, జిల్లా ఉపాధికల్పన అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామం నుండి గ్రామస్థులు, గ్రామంలోని ప్రభుత్వ భూమి ఆక్రమణ కాకుండా చర్యలకు దరఖాస్తు సమర్పించగా, సత్తుపల్లి తహసీల్దార్ నకు విచారణ చేసి, చర్యలు చేపట్టాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం పంపింగ్ వెల్ రోడ్ నుండి పిడకల రాంబాయి, తనకు ఇల్లు లేదని, డబల్ బెడ్ రూం ఇల్లు కేటాయించుటకు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. వైరా పట్టణం నుండి ఎస్కె. గాలిబి, తనకు స్థలం ఉందని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామం నుండి పి. వెంకటమ్మ, తన భర్త ఎల్లయ్య జూన్, 2023 లో మరణించారని, తనకు ప్రభుత్వం నుండి వితంతు పెన్షన్ మంజూరుకు దరఖాస్తు సమర్పించగా, డిఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వివిధ శాఖల్లో పనిచేసి 31 జనవరి న పదవీ విరమణ చెందిన 7 గురు అధికారులు, సిబ్బందిని కలెక్టర్ సన్మానించి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# రబీ సీజన్ ధాన్య సేకరణకు ఏర్పాట్లు చేయాలి..

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### యూరియా పంపిణీ పకడ్బందీగా చేయాలి
### జిల్లా అధికారులతో సమీక్ష చేసిన కలెక్టర్



**ఖమ్మం, ఫిబ్రవరి 02(మనం బ్యూరో):** రబీ సీజన్ ధాన్య సేకరణకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో రబీ ధాన్య సేకరణ, యూరియా పంపిణీ, మునిసిపల్ ఎన్నికలు, జిల్లా అధికారుల హాజరు లపై అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రబీ సీజన్ దిగుబడి అంచనాలకు తగ్గట్టు కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టికి పెట్టుకొని, సమస్యలను అధిగమించాలన్నారు. గత ధాన్య సేకరణలో ఎదురైన సమస్యలు, సమస్యలు అధిగమించడానికి పరిష్కార చర్యలతో సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. మిల్లర్లకు కొనుగోలుపై ముందే అవగాహన కల్పించాలని, సమస్యలుంటే ముందుగానే పరిష్కరించాలని అన్నారు. ధాన్య కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అన్నారు. యూరియా పంపిణీ వంద శాతం యాప్ ద్వారా జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు యూరియా పంపిణీ పై నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. యూరియా నిల్వల గురించి అడిగి తెలుసుకున్నారు. యూరియా కొరత ఉంటే ముందస్తుగానే తెలపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మునిసిపల్ ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల అధికారులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ స్టాఫ్ శిక్షణ కు ఏర్పాట్లు చేయాలన్నారు. సిబ్బంది ఎన్నికల విధుల మినహాయింపుకు అధికారులు సిఫారసు చేస్తే, ప్రత్యామ్నాయ సిబ్బందిని, ఆయా అధికారులే సూచించాలన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణంతో షాపులు కోల్పోయిన వారితో మాట్లాడి, స్థలం గుర్తించి, ఒక స్ట్రీట్ వెండర్ జోన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. దానవాయిగూడెం బాలికల సాంఘీక సంక్షేమ హాస్టల్ వరదల్లో దెబ్బతినగా, వసతుల కల్పన కు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, ప్రతిపాదిత అన్ని పనులు పూర్తి అయ్యేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎంఓఎంబి లో మిగులు పాఠశాలల పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు తమ క్షేత్ర పర్యటనలు కొనసాగించాలన్నారు. పాఠశాల, హాస్టళ్ల సందర్శన, భోజన నాణ్యత పరిశీలన, పురోగతి లో ఉన్న ప్రభుత్వ ప్రాధాన్యత పనుల పర్యవేక్షణ, ధాన్య కొనుగోలు పర్యవేక్షణ లు చేయాలన్నారు. అధికారుల క్షేత్ర సందర్శనల సమీక్ష చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. సిబ్బంది హాజరు మెరుగవ్వాలన్నారు. అధికారులు సిబ్బంది అనుమతి లేని గైర్హాజారుపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం నుండి సరఫరా అయిన హ్యాండ్ హెల్ ఎక్స్ రే పరికరాన్ని కలెక్టర్ ప్రారంభించి, వైద్య ఆరోగ్య శాఖకు అప్పగించారు. ఈ సమీక్ష లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అదనపు వైద్య ఆరోగ్య అధికారి డా. చందునాయక్, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, జిల్లా టిబి నియంత్రణ అధికారి డా. సుబ్బారావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్ష సాగు ప్రాజెక్టుకు నారాయణ స్కూల్ విద్యార్థి పులి శశాంక్ ఎంపిక



**ఖమ్మం, ఫిబ్రవరి 2(మనం న్యూస్):** ఖమ్మం జమ్మిబండ నారాయణ స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి పులి శశాంక్ ప్రతిష్టాత్మకమైన ఎన్ ఎస్ ఎస్ ప్రాజెక్ట్ ( కాస్మోస్ కల్టీవ్షన్ ప్రాజెక్ట్ ) కు ఎంపికై పాఠశాలకు, మన ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు . అంతరిక్షంలో మొక్కల పెంపకం మరియు భవిష్యత్తు వ్యవసాయ విధానాలపై పరిశోధన చేసే ఈ అరుదైన అవకాశం శశాంక్కు దక్కడం విశేషం అని అన్నారు . ఈ సందర్భంగా నారాయణ ఖమ్మం పాఠశాలల ఏజీఎం రామ్ కీ శశాంక్ను ప్రత్యేకంగా అభినందించారు . ఆయన మాట్లాడుతూ శశాంక్ సాధించిన ఈ విజయం మన పాఠశాల యొక్క విద్యా ప్రమాణాలకు మరియు విద్యార్థుల ప్రతిభకు నిదర్శనం . కాస్మోస్ కల్టివేషన్ వంటి వినూత్న ప్రాజెక్టులు విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుతాయి . శశాంక్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాను అని కొనియాడారు . ఈ విజయం పట్ల నారాయణ ఖమ్మం పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయ బృందం , తల్లిదండ్రులు మరియు తోటి విద్యార్థులు శశాంక్కు శుభాకాంక్షలు తెలియజేశారు .

# మాయమైన హరితహారం... వార్త కథనాలతో మొలిచిన నర్సరీ..

**హస్నాబాద్ గ్రామపంచాయతీలో అర్ధరాత్రి అద్భుతం పగటిపూట ప్రశ్నలు.....**
**ఒక రాత్రి గడిచింది తెల్లవారిసరికి దృశ్యం మారిపోయింది నిన్నటి వరకు మాయమైన నర్సరీ ఈరోజు ప్రత్యక్షమైంది నర్సరీ....**
**ఇది ప్రకృతి చేసిన అద్భుతమా?లేక వాత కథనాల భయంతో జరిగిన మాయాజాలమా?**




**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 2 (మనం న్యూస్ )**
హస్నాబాద్ గ్రామపంచాయతీలో హరితహారం పేరుతో సాగుతున్న అక్రమాలకు అద్దం పట్టిన తర్వాత ఒక రాత్రిలోనే ప్రత్యక్షమై నర్సరీ అనేక అనుమానాలకు తావిస్తోంది. 2024బిబిబి2025 వార్షిక ఆడిట్లో లెక్కలు లేవా, హరితహారం పథకం కింద 16 లక్షల నిధులు మంజూరు 6000 మొక్కలు ఉత్పత్తి. అని కాగితాల్లో నమోదు. కానీ గ్రౌండ్ రియాలిటీలో మొక్కలు జాడలేదు, నర్సరీ ఖాళీ,సంరక్షణ ఆనవాళ్లు శూన్యం. మరి అసలు ఆరువేల మొక్కలు ఎక్కడికి వెళ్లాయి? అసలు ఆరువేల మొక్కలు నాటినట్లేనా?లేకపోతే ఎవరికైనా అమ్మేరా? లేదా కేవలం బిల్లులకే పరిమితమయ్యాయి చాలా పెద్ద చిక్కు ప్రశ్న?




**నరసింహ బాబా బిబిబిఏమిటి నీ లీలలు...**
. నర్సరీ లేకపోయినా లెక్కలు పూర్తి మొక్కలు కనిపించకపోయిన ఖర్చులు క్లియర్. ఇప్పుడు వార్తలు రావడంతో ఒక్క రాత్రిలో నర్సరీ ప్రత్యక్షం! ఇది అధికార నిర్లక్ష్యమా? ప్రజా ధనాల దుర్వినియోగమా?లేక ఆడిట్ ను మధ్య పెట్టే ప్రయత్నం?తిరుమలాయపాలెం మండలంలో ఇలాంటి లీలలు ఇంకా ఎన్నో ఉన్నాయి అన్న ప్రశ్నలకు ప్రజల్లో మొదలయినాయి.

**హరితహారం పేరుతో హరిత దోపిడి..**
పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా తెచ్చిన హరితహారం కొంతమంది చేతులు హరితతోపిడిగా మారిందా?నర్సరీలు కాగితాల్లో.... మొక్కలు బిల్లులో.... నిధులు ఖాతాల్లోకి..... పచ్చదనం మాత్రం ప్రజలకు దూరం.!

**ఇప్పుడు కావలసింది ఏమిటి?**
2024బిబి2025 హరితహారం ఖర్చులపై స్వతంత్ర విచారణ,6000 మొక్కలపై ఫిజికల్ వెరిఫికేషన్,బాధ్యులపై శాఖపరమైన చర్యలు, ఆడిట్ నివేదికను ప్రజలకు వెల్లడించడం, లేకపోతే నిన్న నర్సరీ నేడు నాటకం రేపు మరో లీల అనే పరిస్థితి కొనసాగుతూనే ఉంటుంది...

# జల్లేపల్లి మత్స్యకారులకు న్యాయం చేయాలి

## మంత్రి క్యాంపు ఇంచార్జ్‌కు వినతి

**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 2 ( మనం న్యూస్)**
మండల పరిధిలోని జల్లెపల్లి గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం మత్స్యకార సంఘానికి కేటాయించిన చేపలను పట్టనివ్వకుండా మత్స్యశాఖ చైర్మన్ జాప్యం చేస్తూ తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కులానికి, సంఘానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తూ జల్లేపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పోట్ల కిరణ్ కుమార్, మత్స్యశాఖ సభ్యులు కలిసి ఈ రోజు రాష్ట్ర రెవెన్యూ మరియు గృహనిర్మాణ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి క్యాంపు ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డిని, మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలు పక్కనపెట్టి చైర్మన్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటూ సంఘ అభివృద్ధిని అడ్డుకుంటున్నాడని వారు వాపోయారు. దీంతో మత్స్యకార కుటుంబాలు ఉపాధి కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వివరించారు. ఈ అంశంపై తక్షణమే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుని



గ్రామ మత్స్యకార సంఘానికి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సభ్యులు దడిదల వెంకన్న, కుల పెద్ద వెంకన్న, దడిదల అశోక్, తురక వేణు, పందిరి రమేష్, యల్లయ్య, యుగేందర్, నాగేందర్, రాములు, మల్సూర్, బాధరబోయిన మల్సూర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజారం గ్రామంలో పశు వైద్య శిబిరం

**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 2 (మనం న్యూస్ )**
తిరుమలాయపాలెం మండలంలోని రాజారం గ్రామంలో సోమవారం పాడిపశువులకి పశు వైద్యాధికారులు , గోపాలమిత్రల ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సుబ్లేడు వైద్యాధికారి షైక్. జానీ , బీరోలు వైద్యాధికారి డి భవిత ఈ వైద్య శిబిరంలో పాల్గొని ఆ గ్రామంలోని పాడి రైతులతో మాట్లాడుతూ ఎదకి రాని గేదెలను గుర్తించి అవి ఎదకి వచ్చేలా వైద్యపరీక్షలు చేపించుకోవాలని, అలా వైద్యపరీక్షలు చేపించుకొన్న తరువాత అవి ఎదకి వస్తే గూపాలమిత్రల సహాయంతో కృత్రిమ ఇంజక్షన్స్ వేయించి గర్భదారణ ఐయ్యే విదంగా పశువులకి వైద్యం చేపించుకోవాలని రైతులకి చూచించారు. అదేవిదంగా సూడి గేదెలను పరీక్షించి వాటికి సరైన మందులు పంపిణీ చేశారు. పాలిచ్చే పాడి గేదెలకి పాల దిగుబడి పెరగటానికి మినరల్ మిక్షర్ పాకెట్స్ పంపిణీ చేశారు. అదేవిదంగా లేగ దూడలకి జబ్బులు ఆశించకుండా సక్రమంగా పెరుగుదలకి, నట్టల నివారనకి లేగ దూడలకి నట్టల మందులు పోశారు. పాడి పశువులకి ఇంకేమైనా జబ్బులు కానీ ఏ ఇతరత్రా సమస్యలు వస్తే మన ఊర్లల్లో గోపాలమిత్రలు వస్తూవుంటారు వారికి చెప్పి వైద్యం చేపించుకోవచ్చని తెలిపారు. వారి తో పాటు మేమూ వచ్చి మీ గ్రామంలోనే వైద్య పరీక్షలు నిర్వహించి సకాలంలో మీ పశువులను కాపాడుతామని రైతులకి



తెలియజేశారు. ఈ పాడి పశువుల వైద్య శిబిరంలో రాజారం గ్రామ సర్పంచ్ మందుల. అరుణ గోపాలమిత్ర సూపర్వైజర్ నాగేశ్వర్రావు , రాజారం గోపాల మిత్ర దరిపల్లి. భాస్కర్ , వారితోపాటు వివిధ గ్రామాల గోపాలమిత్రలు సి హెచ్.మధారు, నేలమర్రి. నారాయణ, తూముట్ల శ్రీను, మట్టే. వీరబాబు ఆ గ్రామ రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# పాలేరు



# అమరజీవి దోనెపల్లి వెంకన్న కుటుంబానికి పాలకమండలి చేయూత

**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 2 (మనం న్యూస్ ) :**
జూపెడ గ్రామంలో ఇటీవల మృతి చెందిన దోనేపల్లి వెంకన్న కుటుంబానికి అండగా జుపెడ పాలకమండలి కొంతమంది దాతలు ముందుకు వచ్చి వెంకన్న కుటుంబానికి అండగా ఆర్థిక సహాయం చేయనైనది సుమారు 66000 మరియు 25 వచ్చినవి . ఈరోజు వెంకన్న కుటుంబానికి అందించడం జరిగింది పాల్గొన్నవారు జూపెడ సర్పంచ్ వైస్ ప్రెసిడెంట్ మాజీ ఎంపీటీసీ వార్డ్ మెంబర్స్ ఇందుర్తి మల్లారెడ్డి తిప్పారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మండాది నరేందర్ బొల్లి కొండ నరేష్ తిప్పారెడ్డి మల్లారెడ్డి విష్ణు సైదులు డి వీరన్న పాల్గొన్నారు.




# జిల్లా స్థాయి సాంఘికశాస్త్ర ప్రతిభా పరీక్షలో జల్లేపల్లి విద్యార్థిని ఘన విజయం

**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 2 ( మనం న్యూస్)**
సాంఘికశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2న నిర్వహించిన జిల్లా స్థాయి సాంఘికశాస్త్ర ప్రతిభా పాటవ పరీక్షలో తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని మేకల జ్ఞనేశ్వరి ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయిలో ప్రతిభను చాటింది. సాంఘికశాస్త్రంపై ఉన్న ఆసక్తి, నిరంతర అధ్యయనం మరియు ఉపాధ్యాయుల మార్గనిర్దేశంతో ఆమె ఈ ఘన విజయాన్ని సాధించినట్లు పాఠశాల వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా ఆమెకు మొమెంటో, మెరిట్ ప్రశంసా పత్రం మరియు నగదు బహుమతిని ముఖ్య అతిథులు జిల్లా సహకార విద్యా మండలి కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వర్లు, కోట ఇందిర చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థిని సాధించిన విజయం పాఠశాలకే కాకుండా గ్రామానికి గర్వకారణమని ప్రధానోపాధ్యాయుడు దారా రాజేష్ పేర్కొన్నారు. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు మరికంటి సురేష్, చామకూరి పుల్లయ్య, ఎస్కే మన్సూర్ తదితర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వ విశ్రాంతి భవనం ఏర్పాటు చేస్తా : ఎంఎల్ఏ

**సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 02 (మనం న్యూస్):** అతి త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వ విశ్రాంతి భవనం ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే మట్టా రాగమయి తెలిపారు. సోమవారం సత్తుపల్లి పట్టణంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆమె సత్తుపల్లిలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య ఉన్నా తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దయానంద్ పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం..



# వైరా

వైరా - కారేపల్లి- కొణిజర్ల - ఏన్కూరు - జూలూరుపాడు

## బిఆర్ఎస్, సీపీఎం అభ్యర్థులను గెలిపించండి

### మాజీ ఎమ్మెల్యే చంద్రావతి వైరా లో ముమ్మరంగా ప్రచారం

**వైరా ఫిబ్రవరి 02 (మనం న్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ ,సిపిఎం పార్టీల కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపుని కాంక్షిస్తూ సోమవారం వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి అ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు.



5వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి అయిన కట్టా స్వరూపరాణి విజయాన్ని కాంక్షిస్తూ వార్డులో ప్రచారం నిర్వహించారు.అలాగే 6 వార్డులో సిపిఎం అభ్యర్థి మాదినేని రజిని విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు.5 వార్డు లో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి మాదినేని సునీత విజయాన్ని కాంక్షిస్తూ చంద్రావతి గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బానోత్ చంద్రవతి మాట్లాడుతూ ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సిపిఎం ,సిపిఐ కౌన్సిలర్ అభ్యర్థులను వారి గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. కేసీఆర్ పాలనలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు , రైతులు సంతోషంగా ఉన్నారని అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా కేసీఆర్ పని చేశారని ఆమె గుర్తు చేశారు .మళ్లీ ప్రజలు రాష్ట్రంలో కేసీఆర్ పాలన కోరుకుంటు న్నారని అన్నారు.అవార్డు సభ్యులు పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు ఇబ్బందికరం

### చొప్పకట్లపాలెం పట్టించుకోని పంచాయతీ సిబ్బంది

**ఎర్రుపాలెం,ఫిబ్రవరి 3 (మనం న్యూస్):** ఎర్రుపాలెం మండల పరిధిలో చొప్పకట్లపాలెం గ్రామంలో ఒక వ్యక్తి చనిపోతే దాన సంస్కరాలకి సుమారుగా ఒక కిలోమీటర్ పైన ఉంటుంది ఊరి నుండి కట్లేరు ఏటిలోకి రోడ్డు వరకు. విరువైపుల కంప.రాళ్లు ముళ్ళు చెట్లు పొదలు రోడ్డు కనిపించకుండా ఉంది.పట్టించుకోని గ్రామ పంచాయతీ సిబ్బంది సెక్రటరీ లక్ష్మీ ప్రసన్న దేవి.గ్రామ ప్రజలు కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోని గ్రామ. పంచాయతీ సిబ్బంది దయచేసి ఇప్పటికైనా సరే ఇరువైపులా కంప పొదలని గ్రామ ప్రజల తొలగించాల్సింది కోరుతున్నారు.

## పచ్చని టేకు చెట్లపై గొడ్డలి వేటు కథనంపై స్పందన

### – గేటుకారేపల్లి ఆశ్రమ పాఠశాలను సందర్శించి విచారణ చేపడతాం : ఎటిడిఓ రమేష్

**కారేపల్లి, ఫిబ్రవరి 02 (మనం న్యూస్):** పచ్చని టేకు చెట్లపై గొడ్డలి వేటు పేరుతో సోమవారం మనం దినపత్రికలో ప్రచురితమైన కథనానికి గిరిజన సంక్షేమ శాఖ ఏటీడీఓ రమేష్ స్పందించారు. గేటు కారేపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి టేకు చెట్లను నరికి వేసిన విషయంపై విచారణ చేపట్టి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు.విషయాన్ని కప్పి పుచ్చుకునే క్రమంలో భాగంగా అకాల వర్షాలకు చెట్లు పడిపోవడంతోనే టేకు చెట్లు నరికి వేసినట్లు తప్పుడు తీర్మానాలు చేసి ఉన్నత అధికారులను తప్పుదోవ పట్టించే చర్యలకు పూనుకున్నట్లు హెడ్మాస్టర్ పై ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది లేని సమయం చూసి సెలవు దినాలనే ఎంచుకుని ఈ చర్యలకు పాల్పడుతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.ఏపుగా పెరిగిన జమాయిల్ చెట్లపై కూడా కన్ను పడిందనే విమర్శలు వినవస్తున్నాయి.గిరిజన సంక్షేమ శాఖ ఉన్నత అధికారులు పాఠశాల హెడ్మాస్టర్ వెంకట రమణ, డిప్యూటీ వార్డెన్ ఇస్లావత్ హచ్య లను విచారిస్తేనే మరిన్ని సమగ్ర విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.




# కూటమి అభ్యర్థుల గెలుపు వైరా అభివృద్ధికి మలుపు

**వైరా మున్సిపాలిటీలో కూటమి జెండాను ఎగురవేయాలి**
**సిపిఐ(ఎం) బీఆర్ఎస్ కూటమి అభ్యర్థులను గెలిపించండి**
**సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**వైరా ఫిబ్రవరి 02 (మనం న్యూస్):** వైరా మున్సిపాలిటీలో ఎన్నికల్లో సిపిఐ(ఎం), బీఆర్ఎస్ కూటమి అభ్యర్థులను గెలిపించి వైరా మున్సిపాలిటీపై కూటమి జెండాను ఎగుర వేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని సిపిఐ(ఎం) సభ్యుల జనరల్ బాడీ సమావేశం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు, నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థుల పరిపాలనలో వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా తయారైందని అన్నారు. మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపైన మున్సిపాలిటీ ప్రజల సమస్యల పరిష్కారానికి సిపిఐ(ఎం) పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని గుర్తుచేశారు. వ్యవసాయ రంగం పట్ల కేంద్ర ప్రభుత్వం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందని విమర్శించారు. 57 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్లో నూటికి 56 శాతం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగానికి కేవలం ఒక లక్ష 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని, ఎరువుల సబ్సిడీ 20 వేల కోట్లు తగ్గించారని అన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధి పట్ల, ఎరువుల సబ్సిడీ పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, దీనివలన వ్యవసాయ రంగ అభివృద్ధి 4.4 శాతం నుంచి 3.6 శాతానికి పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి అభ్యర్థుల గెలుపు వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రధాన మలుపు అవుతుందని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఐ(ఎం), టిఆర్ఎస్ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, పారిశుద్యం, రోడ్లు, డ్రైనేజీ, పేదల నివాస సమస్యలు వంటి ప్రజా సమస్యలపై సీపీఎం అనేక పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే సీపీఎం, బీఆర్ఎస్ కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. అనంతరం మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థులకు బీ ఫారాలను వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, రాష్ట్ర, జిల్లా నాయకులతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, మెరుగు రమణ, కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, బాణాల శ్రీనివాసరావు, దొంతబోయిన నాగేశ్వరావు, కె.నరేంద్ర, చెరుకుమల్లి కుటుంబ రావు, మచ్చా మణి, బీఆర్ఎస్ బలపర్చిన సిపిఐ(ఎం) 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మాదినేని రజిని, 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గుడిమెట్ల రజిత, 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కిన్నెర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుంపెళ్ళగూడెం అభివృద్ధికి కృషి చేస్తాం



**కారేపల్లి,ఫిబ్రవరి02(మనం న్యూస్):** గుంపెళ్ళగూడెం గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడపనున్నట్లు గుంపెళ్లగూడెం సర్పంచ్ గుగులోత్ కృష్ణవేణి వీరబాబు తెలిపారు .ప్రజల మౌలిక అవసరాలను గుర్తించి, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఎన్నికల అనంతరం మొదటి ప్రాధా న్యతగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యపై దృష్టి సారించి నిరంతర నీటి సరఫరా కోసం తక్షణ చర్యలు చేపట్టి ప్రజల కు ఉపశమనాన్ని కలిగించనున్నట్లు తెలిపారు.గ్రామ పరిశుభ్రతే ఆరోగ్యకరమైన జీవనానికి పునాది అన్న దృక్పథంతో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి,డ్రైనేజీలు,చెత్త నిర్వహణ,పరిసరాల శుభ్రత అం శాల్లో క్రమబద్ధమైన కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.పర్మనెంట్ కార్యదర్శి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.

## కేంద్ర బడ్జెట్ ప్రజావ్యతిరేకం

### -- సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు ఖాసిం

**కొణిజర్ల, ఫిబ్రవరి 02(మనం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ పేదలకు శాపంగా, సంపన్నులకు స్వర్గంగా మారిందని ఇది పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్.కె. ఖాసిం తీవ్రంగా విమర్శించారు. ఈ బడ్జెట్లో కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇచ్చిన ప్రభుత్వం, సామాన్య ప్రజల మౌలిక అవసరాలను పూర్తిగా విస్మరించిందని ఆయన ఆరోపించారు.పేదల దారిద్ర్య నిర్మూలనకు, ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే సంక్షేమ పథకాలకు ఈ బడ్జెట్లో ఎలాంటి ప్రాధాన్యత లేదన్నారు. వంటగ్యాస్, ఎరువులు, ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) వంటి అత్యవసర అంశాలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని, దీంతో మధ్యతరగతి, పేద ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారని తెలిపారు.తెలంగాణ ప్రజల చిరకాల డిమాండ్ అయిన బయ్యారం స్టీల్ ప్లాంట్పై ఈ బడ్జెట్లో ఒక్క మాట కూడా ప్రస్తావించకపోవడం రాష్ట్రంపై కేంద్ర వివక్షను స్పష్టంగా చూపుతోందని అన్నారు. నిరుద్యోగం ప్రమాదకర స్థాయికి చేరుకున్నా, ఉద్యోగ కల్పనకు అవసరమైన కొత్త అవకాశాలు ఇందులో కనిపించలేదు అని ఆయన అన్నారు .వ్యవసాయం, విద్య, వైద్యం వంటి కీలక రంగాలకు సరిపడ నిధులు కేటాయించలేదని, మౌలిక సదుపా యాలు సంక్షేమ రంగాలపై కోతలు ప్రారంభమయ్యాయని విమర్శించారు. 125 రోజులు పని కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం దానికి తగిన నిధులు కేటాయించకపోవడం ప్రజలను మోసం చేసినట్లేనని వ్యాఖ్యానించారు. మహిళ లపై జరుగుతున్న హింసను అరికట్టేం దుకు, కౌలు రైతులు, భూమిలేని పేదల కోసం ఈ బడ్జెట్లో ప్రత్యేక ప్రణాళికలు లేకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్య ప్రజలపై భారం మరింత పెరిగిందని పేర్కొన్నారు.ఈ ప్రజావ్యతిరేక, రైతు వ్యతిరేక, మహిళా వ్యతిరేక కేంద్ర బడ్జెట్కు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాటాల్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు.



## రేజర్ల గ్రామంలో శీతాకాల ప్రత్యేక శిబిరం



**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 2 (మనం న్యూస్):** జెవిఆర్ ప్రభుత్వ కళాశాల, సత్తుపల్లిలోని ఎన్ఎస్ఎస్ విభాగం వారు రేజర్ల గ్రామంలో ఏడు రోజుల శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిం చడానికి ఎంపిక చేసుకున్నారు. ఈ కార్యక్రమం 2.2.2026 నుండి 8.2.2026 వరకు జరగనుంది. సోమవారం ఉదయం 11:30 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ భీంరెడ్డి అరుణ ఆధ్వర్యంలో, ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. గోపి అధ్యక్షతన ఈ శిబిరం ప్రారంభిం ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భీంరెడ్డి అరుణ గ్రామం తరపున వాలంటీర్లకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. ఎం. మాధవి, డా. ఎం. బాలకృష్ణ, గద్దల లక్ష్మి, శ్రీమతి జోష్ణ దేవి, అధ్యాపకులు మహేష్ కుమార్, కె. రవి కుమార్, చెన్నారావు గ్రామస్తులు జక్కుల ప్రభాకర్ , ఎం. కామేశ్వరరావు, కుక్కల శ్రీరామ్ , కుసుమశ్రీ, ఖలీల్ రెహమాన్, తడికమళ్ళ అంజయ్య వాలంటీర్లు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో గ్రంథాలయం ప్రాధాన్యం

**:న్యూ లక్ష్మీపురం సర్పంచ్ ఎంపీ వద్దిరాజుకు వినతి**



**ముదిగొండ, ఫిబ్రవరి 02(మనం న్యూస్):** ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ సలీమా ఖాసీం సోమవారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకి వినతిపత్రం అందజేశారు. సోమవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిసి గ్రామ సమస్యలు,విద్యావసరాలపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులు,నిరుద్యోగ యువత ఉన్నత చదువులకు మరియు పోటీ పరీక్షలకు సిద్ధమవ్వడానికి గ్రంథాలయం లేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.గ్రామంలో లైబ్రరీ అందుబాటులోకి వస్తే చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులకు కూడా ఎంతో మేలు జరుగుతుందని ఎంపీకి విన్నవించారు.ఎంపీ నిధుల ద్వారా గ్రంథాలయ భవన నిర్మాణానికి, అవసరమైన పుస్తకాల సేకరణకు సహకరించాలని ఆమె కోరారు.దీనిపై ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సానుకూలంగా స్పందించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని, న్యూ లక్ష్మీపురం గ్రామానికి గ్రంథాలయం మంజూరు చేసే విషయంపై తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# రెండు లారీలు ఢీ



**భారీగా ట్రాఫిక్ అంతరాయం**

**వైరా, ఫిబ్రవరి02 (మనం న్యూస్):** ఎదురెదురుగా రెండు లారీలు ఢీకొని స్వల్ప గాయాలైన సంఘటన వైరాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా వైరా పినపాక బ్రిడ్జి వద్ద రెండు లారీలు ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది. తల్లాడ నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న కంటైనర్ లారీ ఎదురెదురుగా లారీని ఢీకొని డ్రైవర్ కి స్వల్ప గాయాలు. ఘటన స్థలానికి చేరుకున్న సీఐ వెంకట ప్రసాద్, ఎస్సై రామారావు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేశారు. గాయాలైన డ్రైవర్ ను హాస్పిటల్లో తరలించారు.

# సీఎం కప్ కబడ్డీ క్రీడల్లో ప్రతిభ చాటిన శ్రీనిధి విద్యార్థులు

**మధిర టౌన్, ఫిబ్రవరి 2(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతలో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీసేందుకు నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడలలో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థినీలు ఓపెన్ క్యాటగిరి గర్ల్స్ కబడీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఛాంపియన్ గా నిలిచి నియోజకవం స్థాయికి ఎంపిక అవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ బి. అంజన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్నీ రంగాలలో ముందు ఉండేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని కావున విద్యార్థులు మున్ముందు కూడా ఇలాంటి బహుమతులు మరెన్నో గెలుచుకొని జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల డైరెక్టర్



సి.హెచ్. చందు, వైస్ ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు, పీడీ, పిఇటి ప్రవీణ్ మరియు కరిష్మా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు



**ముదిగొండ ఫిబ్రవరి 02(మనం న్యూస్):** ముదిగొండ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎరువుల దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఏడీఏ విజయచంద్ర, ఎంఈవో సరిత కలిసి ముదిగొండ, వనం వారి కృష్ణాపురం, వల్లభి గ్రామాల్లో ఉన్న ఎరువుల షాపులను సందర్శించి స్టాక్ రికార్డులను పరిశీలించారు.అధికారులు దుకాణాల్లో ఉన్న స్టాక్ బుక్స్, గిడ్డంగుల్లో ఉన్న ఎరువుల మోతాదులు, బిల్లింగ్ వివరాలు, విక్రయ రసీదులు తదితర అంశాలను సవివరంగా తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయా,ధరలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఉన్నాయా అనే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా ముదిగొండ వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, రైతులను దోచుకునే చర్యలు ఏవైనా పట్టు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల నిల్వలు, స్టాక్ నమోదు, విక్రయ విధానాల్లో పారదర్శకత ఉండాలని అన్ని దుకాణదారులకు సూచించారు.రైతులకు ఎరువుల కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలకు ప్రాధాన్యతనిస్తూ, ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# మనం



# మధిర

మధిర- ఎర్రుపాలెం - బోనకల్- చింతకాని - ముదిగొండ





## ఒంటరి మహిళలకు నిత్యావసర సరుకుల పంపిణీ...

**చింతకాని, ఫిబ్రవరి 2 (మనం న్యూస్)** మండలం అనంతసాగర్ గ్రామంలో అనంతసాగర్ యంగ్ వారియర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేర్పుల సుశీల గారి 9వ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. సుశీల గారి కుమారుడు వేర్పుల బాబు గారు కుటుంబ ఆర్థిక సహాయంతో గ్రామంలోని అర్హులైన ఒంటరి మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు, కన్నెగంటి వీరయ్య, నారపోగు వీరభద్రం, గడ్డం శ్రావణ్, వేర్పుల చిన్న రవి, వేర్పుల పెద్ద రవి,వేర్పుల సైదులు, సూరిపల్లి సైదులు గ్రామ సర్పంచ్ జడ ప్రమీల మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సేవా కార్యక్రమం పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## దోమందల చిన్న ముత్తయ్య ట్రస్ట్ నుంచి, 5 వేల ఆర్థిక సహాయం అందజేత



**ఎర్రుపాలెం,ఫిబ్రవరి 3 (మనం న్యూస్):** మండలం నారాయణపురం గ్రామంలో ప్రమాదవశాత్తు మరణించిన దొండపాటి అబ్రహం దహన సంస్కారాల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు దోమందుల చిన్న ముత్తయ్య ట్రస్టు నుండి,వారి చిన్న కుమారుడు రాజుపాలెం మాజీ ఎంపీటీసీ ,మరియు తెలుగుదేశం పార్టీ ఎర్రుపాలెం,మండల అధ్యక్షులు దోమందుల సామేలు వారు అందుబాటులో లేకపోవడం వలన,ఆ ఆర్థిక సహాయాన్ని, వారి అన్న గారైన దోమందుల రవి చేతుల మీదుగా అబ్రహం కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గూడూరు వెంకటేశ్వర్ రెడ్డి కోగంటి సత్యనారాయణ,బొగ్గుల సత్యనారాయణ రెడ్డి వేముల శ్రీనివాసరావు బొడ్డపాటి,బాబు దొడ్డపాటి వెంకటరత్నం గొల్లమందల వెంకటేశ్వరావు గొల్లమందల,కృష్ణయ్య,తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## జనసేన పార్టీ అభ్యర్థులకు బి ఫామ్స్ అందజేత



**మధిర టౌన్, ఫిబ్రవరి 2(మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ ఎన్నికల్లో వార్డ్ కౌన్సిలర్స్ గా నామినేషన్ వేసిన అభ్యర్థులకు ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికల కోఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ బి ఫామ్స్ అందజేశారు. అభ్యర్థులు 21వ వార్డ్ నుండి మోదుగు రమ్య, 17వ వార్డ్ నుండి అనంత శివరామకృష్ణ, 14వ వార్డ్ నుండి మందడపు రామకృష్ణ, 18వ వార్డ్ నుండి వల్లపరపు సాయితేజ, 8వ వార్డ్ నుండి దేవినేని వెంకటేష్ బి ఫామ్స్ తీసుకున్నారు.

# సిపిఐ అభ్యర్థిగా దామాల దయాకర్



**కల్లూరు ఫిబ్రవరి 2( మనం న్యూస్):** ఈనెల11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కల్లూరు 16వ వార్డు కౌన్సిలర్ గా భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి దామల దయాకర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బి ఫారం ఇచ్చిన సందర్భంగా మీడియా సమావేశంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నరసింహారావు ప్రజలను కోరారు.భారత కమ్యూనిస్టు పార్టీ కార్మికులు కష్టజీవుల ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అలుపెరగని పోరాటాలు చేస్తున్నారని. కల్లూరు తో పాటు ఏడు గ్రామపంచాయతీలు కలిసి నూతనంగా మున్సిపాలిటీ ఏర్పడిందని పారిశుద్ధ్యం డ్రైనేజీ తదితర అనేక సమస్యలు తీష్టవేశాయని అన్నారు. పరిపాలన సిబ్బంది పారిశుధ్యం కార్మికుల కొరత ఉందని. ఇప్పటికే కార్మికులు ఆరు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.స్థానిక అభివృద్ధి సమస్యలపై అవగాహన కలిగిన కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి దామాల దయాకర్ ని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.గడచిన అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో సిపిఐ పార్టీ సహకారంతో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించిందని ఈ ఎన్నికల్లోనూ కలిసి పని చేయాలని ప్రయత్నించామన్నారు.కాంగ్రెస్ నుండి సానుకూల స్పందన లేకపోవడంతో ఒంటరిగానే సిపిఐ ఒక స్థానంలో పోటీ చేస్తున్నదని సిపిఐ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ.అభ్యర్థి దామల దయాకర్.ఎఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు.వేము రాంబాబు.తదితరులు. పాల్గొన్నారు.

# జె.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో ఔషధ మొక్కల గుర్తింపుపై విజ్ఞానాత్మక కార్యక్రమం



**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 2 ( మనం న్యూస్):** జీవవైవిధ్యం , ఔషధ మొక్కల ప్రాముఖ్యతపై విద్యార్థులలో అవగాహన పెంపొందించే లక్ష్యంతో, జె.వి.ఆర్ డిగ్రీ కళాశాల, సత్తుపల్లిలోని వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "మొక్కల గుర్తింపు" అనే ఒకరోజు పరిశోధనాత్మక కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీకి చెందిన వృక్షశాస్త్ర నిపుణులు డా. రవి గొల్లమందల ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా, బి.ఎస్.సి. మొదటి, రెండవ , మూడవ సంవత్సరం విద్యార్థులతో పరస్పర సంభాషణను నిర్వహించి, మొక్కల శాస్త్రీయ గుర్తింపు లక్షణాలు, ఔషధ విలువలు మరియు సంరక్షణ అవసరాలపై డా. రవి గొల్లమందల విలువైన సమాచారాన్ని అందించారు. అనంతరం, విద్యార్థులను కళాశాల వృక్షశాస్త్ర ఉద్యానవనానికి తీసుకెళ్లి, అక్కడ పెంచుతున్న వందకు పైగా ఔషధ మొక్కలను ప్రత్యక్షంగా పరిచయం చేస్తూ వివరణ ఇచ్చారు. జె.వి.ఆర్ కళాశాలలో అరుదైన, అత్యంత ఉపయోగకరమైన ఔషధ మొక్కలు సమృద్ధిగా ఉన్నాయని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా, బొటానికల్ గార్డెన్ లో ఉన్న అరుదైన మొక్క లిట్సియా గ్లూటినోసాను పరిశీలించిన డా. రవి గొల్లమందల తన పరిశోధన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.

1. జిమ్నీమా సిల్వెస్ట్రిస్, అపోసినేసి కుటుంబానికి చెందినది, మధుమేహ నియంత్రణలో అత్యంత ప్రభావవంతమైన ఔషధ మొక్కగా ప్రసిద్ధి చెందింది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఇన్సులిన్ స్రావాన్ని మెరుగుపరచడంలో సహాయపడ ుతుంది.2. హెమిడెస్మస్ ఇండికస్, అపోసినాసీ కుటుంబానికి చెందినది, రక్తశుద్ధి, చర్మ వ్యాధులు మూత్ర సంబంధిత సమస్యల నివారణకు ఉపయోగపడుతుంది.3. శతావరి, అస్పరగచే కుటుంబానికి చెందినది, స్త్రీల ఆరోగ్యం శక్తివర్ధక ఔషధంగా ఆయుర్వేదంలో విశేష స్థానం కలిగి ఉంది.4. ఆండ్రోగ్రాఫిస్ పానిక్యులేటా మొక్క జ్వరం, వైరల్ ఇన్ఫెక్షన్లు రోగనిరోధక శక్తి పెంపులో ఉపయోగపడుతుంది.5. బిల్వం, రుటేస్ కుటుంబానికి చెందినది, జీర్ణక్రియ మెరుగుదల విరేచనాల నియంత్రణకు ఉపయోగపడుతుంది.6. నిమ్మ గడ్డి, పోసే కుటుంబా నికి చెందినది, జలుబు, దగ్గు జీర్ణ సమస్య లకు ఉపయోగకరంగా ఉంటుంది.7. కాకమారి, మెనిస్పర్మసీ కుటుంబానికి చెందినది, జ్వరం చర్మ సమస్యల నివారణలో ఉపయోగిస్తారు.8. లిమోనియా ఆసిడిసిమా, రుటేస్ కుటుంబానికి చెందినది, జీర్ణశక్తిని పెంపొందించడంలో సహాయపడుతుంది.9. క్లెరోడెంద్రం ఫ్లోమిడిస్, లామియాస్ కుటుంబానికి చెందినది, సంధివాత నొప్పులు వాపు సమస్యల నివారణకు ఉపయోగపడుతుంది.కార్యక్రమం ముగింపులో, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. గోపి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సిద్ధాంతపరమైన జ్ఞానంతో పాటు ప్రాయోగిక అనుభవం కూడా లభించిందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కె. పీర్ సాహెబ్, వృక్షశాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు డా. ఎస్. బాబు, అకడమిక్ సమన్వయకర్త ఎల్. మహేష్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# శాంతినగర్ డెవలప్మెంట్ కోసం..

## పదవి లేకపోయినా అభివృద్ధికి కృషి చేశాం – ఆదరిస్తే 100% అభివృద్ధి చేస్తాం
## 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఖమ్మం పాటి రాధ వీరస్వామి



**కల్లూరు ఫిబ్రవరి 2 (మనం న్యూస్):** శాంతినగర్ లోని ప్రతి సమస్యపై తనకు అవగాహన ఉన్నదని ఇప్పటికే శాంతినగర్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడిగా తన భర్త ఖమ్మంపాటి వీరస్వామి ఎన్నో సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై దృష్టి సారించి పనిచేస్తున్నారని తమకి అవకాశం ఇస్తే శాంతినగర్ ని మరింత అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 19 వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న ఖమ్మంపాటి రాధ అన్నారు. సోమవారం 19వ వార్డులోని ప్రజలతో కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ 2011లో శాంతినగర్ యువకులతో కలిసి శాంతినగర్ డెవలప్మెంట్ కోసం పనిచేయడం ప్రారంభించామని తెలిపారు. 2017 లో సొసైటీగా అభివృద్ధి పరిచి అధ్యక్షుడు హోదాలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. 20 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని కమ్యూనిటీ హాల్ , ప్రహరీ ని పునర్నిర్మించి ఆధునికరించడంలో కీలకంగా వ్యవహరించారని తెలిపారు. దట్టమైన అడవిలా ఉన్న స్మశాన వాటికను ఎమ్మెల్యే మట్టారాగమయి సహకారంతో చెట్లను తొలగించి శుభ్రం చేశామని కౌన్సిలర్ గా గెలిపిస్తే అందులో స్నానపు గదులు, మరుగుదొడ్లు మరియు రోడ్లను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎస్ డి ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సహకారంతో 82 లక్షల సిసి రోడ్లకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అత్యంత ఇబ్బందికరంగా డ్రైనేజీ వ్యవస్థ ఉన్నదని శాంతినగర్ లోని డ్రైనేజ్ మురికి నీరు సాగర్ కాలువలోకి వెళుతున్నాయని అన్నారు. డ్రైనేజీ నీటిని సర్వరాజు కుంటలోకి ప్రత్యేక డ్రైనేజ్ ద్వారా పంపిస్తామని అన్నారు.దిశ నిర్దేశం కార్యక్రమాలతో విద్యార్థులకు ఉన్నత విద్య ఉద్యోగాల పై అవగాహన కల్పిస్తున్నారని కొంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. క్రిస్మస్ నూతన సంవత్సర కానుకగా వృద్ధులకు వితంతువులకు చీరలు, దుప్పట్లు పంపిణీ కార్యక్రమాలు ఎస్ డి ఎస్ నిర్వహిస్తుందని తెలిపారు. ఏ పదవి లేకపోయిన ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి శాంతినగర్ వాసులను చైతన్య పరుస్తున్నారని కౌన్సిలర్ గా అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేకూరుతుందని దయచేసి అవకాశం కల్పించగలరని కోరుతున్నారు.




# సత్తుపల్లి

సత్తుపల్లి - వేంసూరు - పెనుబల్లి - కల్లూరు - తల్లాడ

## రిపోర్టర్ సురేష్ కు నివాళులర్పించిన జిల్లా నాయకులు పగడాల లచ్చిరెడ్డి..




**తల్లాడ, ఫిబ్రవరి 2 (మనం న్యూస్):** తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన రిపోర్టర్ అద్దంకి సురేష్ సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పగడాల లచ్చిరెడ్డి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో ఉపాధ్యాయులు మేడి నాగేశ్వరరావు, జర్నలిస్టులు గొడ్ల బాబురావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, నారపోగు ప్రసాద్, కాంపాటి రవి, ఇస్నపల్లి వెంకటేశ్వర్లు, నాగరాజు, గొల్లమందల దేవా, తదితరులు ఉన్నారు.

## 22వ వార్డులో డోర్ టు డోర్ ప్రచారం



**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 2 (మనం న్యూస్):** సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో సోమవారం సాయంత్రం ఎండి కమల్ పాషా, ఎండి రహమద్ పాషా తమ నాయకులు, కార్యకర్తలతో కలిసి డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. అధికార పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు ప్రజలను అభ్యర్థించారు. 22వ వార్డులో ఉన్న సమస్యలను ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని హామీ ఇచ్చారు.కరోనా సమయంలో ఆర్థిక సహాయంతో పాటు ఆసుపత్రులలో వైద్యం చేయిస్తూ ఎంతోమందికి ప్రాణదాతగా నిలిచిన కమల్ పాషా, ప్రజలతో మమేకమవుతూ, "నేనున్నానంటూ" ప్రతి ఒక్కరికీ భరోసా కల్పించారు. సత్తుపల్లి మున్సిపాలిటీలోని 22వ వార్డును అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జూపాటి పాపారావు, ప్రణతి వెంకటేశ్వరరావు, కొత్తపల్లి శివ, గజ్జల శీను, రంగ, సంపత్, యూనిస్ వంటి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటరులారా.. ఆశీర్వదించండి..
## గ్రామాభివృద్ధికి కృషి చేస్తా..
### –6 వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మమత



**కల్లూరు ఫిబ్రవరి 2( మనం న్యూస్):** ఓటరలారా.. నన్ను ఆశీర్వదించండి. గ్రామానికి కావలసిన అభివృద్ధి చేసి చూపిస్తానంటూ ఆరో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి భానోత్ మమత అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో గ్రామంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందిన సంక్షేమంతో ప్రజలు బిఆర్ఎస్ కి మద్దతు పలుకుతారని నమ్మకంతో 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు అన్నారు. గ్రామంలో ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో మంచినీటి సమస్యలకు బోర్లు వేయించి ప్రజల సమస్యను తీరుస్తానని, సామాన్య ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను ప్రజలకు అందించేందుకు ఉన్నత అధికారులతో చర్చించి పనిచేస్తానని తెలిపారు.ప్రజా సమస్యలే మా ఎజెండాగా బిఆర్ఎస్ ప్రభుత్వం అందించిన అభివృద్ధి లక్ష్యంగా పోటీకి దిగుతున్నట్టు తెలిపారు. ప్రజల మద్దతు తనకు కావాలని కోరుతున్నట్లు తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్తానని అన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రైల్వేల అభివృద్ధికి మొండిచేయి

**సామాన్యులను పూర్తిగా విస్మరించారు...**

**కాంగ్రెస్ జిల్లా నాయకులు, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డిఆర్‌యుసిసి మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి**

**కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 2 (మనం న్యూస్)**

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో తెలంగాణ ప్రాంత రైల్వేల అభివృద్ధికి మొండి చేయి చూపారని, సామాన్యులను పూర్తిగా విస్మరించారని, సంపన్న వర్గాలకు ఊతమిచ్చేలా కేటాయింపులు ఉన్నాయని, ఉద్యోగ ఉపాధి కల్పన రంగాలను మరియు విద్యా వైద్య రంగాలను పక్కన పెట్టారని, వ్యవసాయ రంగాన్ని కూడా నిర్లక్ష్యం చేశారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. గతంలో ప్రకటించిన రైల్వే లైన్లు పూర్తి చేసేందుకు భారీగా నిధులు ఇస్తామని బడ్జెట్లో ప్రకటించినప్పటికీ... ఏ లైనుకు ఎంత మొత్తం నిధులు ఇస్తారో కూడా చెప్పలేదని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కీలకమైన మల్కనగిరి భద్రాచలం, మణుగూరు టు రామగుండం కొవ్వూరు టు భద్రాచలం కిరణ్ డోల్ టు కొత్తగూడెం లైన్లను ఏళ్ల క్రితం ప్రకటించిన ఇప్పటికి బడ్జెట్లో నిధులు కేటాయించక పోవడం విచారకరమని చెప్పారు. డోర్నకల్ టు భద్రాచలం రోడ్డు డబ్లింగ్ పైన కూడా స్పష్టత ఇవ్వలేదని కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ కు కూడా ప్రస్తావనలేదని, ఈ బడ్జెట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలతో పాటుగా తెలంగాణ ప్రజలకు తీవ్ర నిరాశ మిగిల్చిందని ఆయన ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో రైల్వే లైన్ల అభివృద్ధికి నిధులు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



# కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం

- కేంద్ర ప్రభుత్వం పేదలకు విద్యను దూరం చేసే కుట్ర.
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆద్యక్ష కార్యదర్సులు ,ఎస్కె షాహిద్ వరక అజిత్ ,

**కొత్తగూడెం, ఫిబ్రవరి 2(మనం న్యూస్) :**

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ యందు ప్రవేశపెట్టిన2026-2027 వార్షిక బడ్జెట్ లో విద్యా రంగానికి అన్యాయం చేస్తున్నది. 12 ఏళ్ల మోడీపాలనలో విద్యా రంగానికి కేటాయింపులు తగినమొత్తంలో జరగటంలేదు. ఈ సంవత్సరం 53.5 లక్షల కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యకు కేటాయించిన నిధులు కేవలం 1,39,289 కోట్లు. ఇది మొత్తం బడ్జెట్లో 2.6 శాతం మాత్రమే! ఈ నిధులు పెరిగినట్లు కనిపించినప్పటికీ మొత్తం బడ్జెట్ లో శాతంలో పెరుగుదల లేదు. కేంద్ర బడ్జెట్ లో కనీసం 10%, జిడిపిలో 6శాతం నిధులు కేటాయించాలని అనేక సంవత్సరాలుగా విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నా కూడా ప్రభుత్వం కనీసం పట్టించుకునే పరిస్థితి లేదు.తెలంగాణ విభజన హామీ చట్టంలో ఉన్న విద్యాసంస్థలను కేటాయించకుండా, రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేటాయించకుండా అడుగడుగునా మొండి వైఖరిని ప్రదర్శిస్తుంది. 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్న కూడా తెలంగాణకి రావలసిన నిధులు, హక్కుల గురుంచి నోరుమెదపలేని పరిస్థితి నెలకొన్నది. రాజకీయ



ప్రసంగాలు చేయడంలో ముందు వరుసలో ఉండే బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా చేతులు కట్టుకొని ఉంటూ.. తెలంగాణలో ఉన్న విద్యార్థులను, ప్రజలను మోసం చేస్తున్నారు.గత సంవత్సరం బడ్జెట్ 48,21,000,ల కోట్లు కాగా విద్యకు కేటాయించింది 1,28,628 కోట్లు, మొత్తం బడ్జెట్ లో 2.6 శాతం మాత్రమే. బడ్జెట్ కేటాయింపులు లేకుండా బడ్జెట్ ప్రసంగాలు ఎన్ని చేసినా క్షేత్రస్థాయిలో పేద, మధ్యతరగతి ప్రజలకు విద్య అందని ద్రాక్షగా మిగులుతుందఅని అన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థిగా 21వ వార్డు కౌన్సిలర్ గా అంకమ్మ రాజు

**నా దృష్టికి వచ్చిన మీరు తెలియజేసిన సమస్యలను పరిష్కరించా**

**కరోనా టైంలో నిత్యవసుల సరుకులు అందించానని విజ్ఞప్తి**

**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 2 ( మనం న్యూస్ ):**

సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా, మాజీ శాసనసభ్యులు గౌరవనీయులైన సండ్ర వెంకట వీరయ్య ఆశీస్సులతో, 21వ వార్డు నుండి కౌన్సిలర్గా పోటీ చేస్తున్న అంకమ్మ రాజు మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా మీలో ఒకరిగా, మీ కుటుంబ సభ్యునిగా మన వార్డులో తిరుగుతూ, నా దృష్టికి వచ్చిన మీరు తెలియజేసిన పలు సమస్యలను నా శక్తి మేరకు పరిష్కరించే ప్రయత్నం చేశానని తెలిపారు. మరల మీకు సేవ చేసేందుకై పార్టీ అభ్యర్థిగా కౌన్సిలర్గా పోటీ చేసే అవకాశాన్ని మాజీ శాసన సభ్యులు గౌరవనీయులైన సండ్ర వెంకట వీరయ్య తనకు కల్పించారని పేర్కొన్నారు. తన భార్య మల్లూరు పద్మావతి కౌన్సిలర్గా ఉన్న సమయంలో, కరోనా మహమ్మారి తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన తరుణంలో తాము చేసిన సహాయ కార్యక్రమాలను గుర్తు చేశారు. ఎవరూ బయటకు రాని అటువంటి విపత్కర పరిస్థితులలో, నిత్యం మన వార్డులో తిరుగుతూ కూరగాయలు, నిత్యావసర వస్తువులు, మందులు మన వార్డులోని ప్రజలకు అందించడం జరిగిందని, ఇది మీకు సేవచేసే అవకాశంగా, తమ బాధ్యతగా భావించామని వివరించారు. అంతే కాకుండా, ఈ పది సంవత్సరాల వ్యవధిలో ఎవరు ఎప్పుడు ఫోన్ చేసినా, ఏ సమస్యలు తన దృష్టికి తీసుకొని వచ్చినా వాటిని పరిష్కరించడం తన బాధ్యతగా భావించి, తన శక్తి మేరకు కృషి చేయడం జరిగిందని తెలిపారు. అలాగే, శ్రీ ప్రసన్న గణపతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యునిగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని పేర్కొన్నారు. తమ సోదరులు స్వర్గీయ మల్లూరు లక్ష్మీనారాయణ పేరుతో ట్రస్ట్ స్థాపించి, దాని ద్వారా ప్రభుత్వ సేవా కార్యక్రమాలు నిరవధికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ట్రస్ట్




ద్వారా అనేక ప్రభుత్వ పాఠశాలలలో సరస్వతి దేవి విగ్రహాలను స్థాపించామని, సత్తుపల్లిలో ఫ్రీజర్ బాక్స్ పెట్టించి అవసరమైనప్పుడు ఉచితంగా అందజేశామని వివరించారు. కళాభారతి భవన నిర్మాణంలో తమ సోదరులు దివంగతులు మల్లూరు లక్ష్మీ నారాయణ తోపాటు, వారి సోదరులుగా తాము సైతం తమ వంతు సహాయ సహకారాలు అందజేశామని పేర్కొన్నారు. గత 25 సంవత్సరాలుగా మెట్ట ఆంజనేయస్వామి గుడి ట్రెజరర్గా, కార్యదర్శిగా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలలో తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. క్లాత్ మర్చంట్ అసోసియేషన్ కార్యదర్శిగా, ఇతర అనేక స్వచ్ఛంద సంస్థలలో సభ్యునిగా సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నానని పేర్కొన్నారు. ఇవన్నీ మీరందించిన అండదండలతో చేసినవేనని సవినయంగా మీకు మనవి చేసుకుంటున్నానని, మరొకసారి కౌన్సిలర్గా తనను గెలిపించి మీకు సేవచేసే భాగ్యాన్ని కల్పించాలని కోరుకుంటున్నానని అంకమ్మ రాజు విజ్ఞప్తి చేశారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం

# కొత్తగూడెం

కొత్తగూడెం కార్పొరేషన్ - సింగరేణి

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి





**కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 2 (మనం న్యూస్ ):**

వందనపు విజయ కుమారి దశదిన కర్మకర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా డీసీసీ నాయకురాలు తోటా దేవి ప్రసన్న పాల్గొని నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్ తోపాటు విలేకరులు చదలవాడ సూరి మొగిలిపాక మురళీకృష్ణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జడ్పీహెచ్ఎస్ సింగభూపాలెంలో ఉపాధ్యాయురాలు నిమ్మగడ్డ రమకు ఘన సన్మానం



**సుజాతనగర్, ఫిబ్రవరి 2:(మనం న్యూస్) :** జడ్పీహెచ్ఎస్ సింగభూపాలెం పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలిగా సేవలందించిన శ్రీమతి నిమ్మగడ్డ రమ గారు జనవరి 2026లో పదవీ విరమణ చేసిన సందర్భంగా సోమవారం పాఠశాలలో పదవీ విరమణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి గారు, ఉపాధ్యాయులు కలిసి శ్రీమతి రమా దంపతులను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి సింగభూపాలెం గ్రామ సర్పంచ్, యువకులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ సంఘ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, శ్రీమతి నిమ్మగడ్డ రమ గారు గత 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలిగా సేవలందించి అనేక మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసినారని ప్రశంసించారు. విద్యార్థుల విద్యతో పాటు వ్యక్తిగత అభివృద్ధికి కూడా ప్రత్యేక శ్రద్ధ చూపి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు కృషి చేశారని కొనియాడారు. వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డీవీఎస్ఎన్ రెడ్డి, పి. సాయిబాబు, జయదాస్, ఏవీ నరసింహారావు, పీడీ వేణు, హీరా మణి, వెంకటేశ్వరావు, స్వర్ణలత, అర్జుమాన్, సృజన తదితరులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# కొత్తగూడెం నియోజకవర్గం

కొత్తగూడెం కార్పొరేషన్ - చుంచుపల్లి - లక్ష్మీదేవిపల్లి - సుజాతనగర్

## పంచాయతీ సమస్యలపై కలెక్టర్ కి వినతి

### - లోతువాగు సర్పంచ్ ఈసం కళ్యాణి



**లక్ష్మీదేవిపల్లి ఫిబ్రవరి 02 (మనం న్యూస్) :** మండలం లోని లోతువాగు గ్రామపంచాయతీ పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి లోతువాగు సర్పంచ్ ఈసం కళ్యాణి ఆధ్వర్యంలో పోడు భూములకు పట్టాలు, మోకాళ్ళ గుంపు, పడిగ గుంపు, గ్రామాలలో నివసించే ప్రజలకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని, నూతనంగా అంగన్వాడీ కేంద్రాన్ని నిర్మించాలని, నూతన పంచాయతీ కార్యాలయాన్ని త్వరగా నిర్మాణం చేపట్టేలా చూడాలని, మాదిగ పోలు రోడ్డు నిర్మాణం, పంచాయితీలో అవసరమైన చోట్ల కరెంటు స్తంభాల ఏర్పాటు,పలు సమస్యలపై కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే సమస్యలు పరిష్కారం అయ్యేలా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో లోతువాగు ఉపసర్పంచ్ పాషా,పంచాయతీ కార్యదర్శి తుమ్మల వెంకట్, సిపిఐ నాయకులు ఈసం రాములు,పడిగ ప్రశాంత్, మల్లూరి రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల ఖరారులో జాప్యం...

### - సుజాతనగర్‌లో అయోమయం




**సుజాతనగర్, ఫిబ్రవరి 2(మనం న్యూస్) :** రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సుజాతనగర్ మండలంలోని 20, 21, 22, 23 డివిజన్లలో రాజకీయ వాతావరణం ఉత్కంఠభరితంగా మారింది. ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటివరకు అభ్యర్థులను పూర్తిస్థాయిలో ఖరారు చేయలేకపోవడంతో కార్యకర్తలు, ఓటర్లలో అయోమయం నెలకొంది. ఈ డివిజన్లకు సంబంధించి మొత్తం 54 మంది అభ్యర్థులు అప్లికేషన్లు దాఖలు చేసినప్పటికీ, ఈరోజు వరకు ఒక్క అప్లికేషన్ కూడా విత్డ్రా కాకపోవడం విశేషంగా మారింది. దీంతో ఏ అభ్యర్థి ఏ పార్టీ తరఫున బరిలోకి దిగుతారో, లేక స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారోనన్న అంశంపై ఆసక్తి పెరిగింది. అభ్యర్థుల ఖరారులో కొనసాగుతున్న జాప్యం ఎన్నికల ప్రచారంపై ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## హౌసింగ్ బోర్డులో ఘనంగా బోనాల కార్యక్రమం



**చుంచుపల్లి,జనవరి 2(మనం న్యూస్) :** హౌసింగ్ బోర్డు ప్రాంతంలో సమ్మక్క--సారక్క గుడి నుంచి ముత్యాలమ్మ గుడి వరకు బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.గుడి పూజారి హగ్ మేర సోను ఆధ్వర్యంలో సమ్మక్క--సారక్క గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం బోనం ఎత్తుకొని భక్తులు ముత్యాలమ్మ గుడికి తరలివెళ్లారు.ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బోనాల ఊరేగింపు సందర్భంగా డప్పుల చప్పుళ్లు, మహిళల కోలాటాలు, భక్తుల నినాదాలతో ప్రాంతమంతా భక్తిశ్రద్ధలతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృప పొందారు. స్థానికులు, మహిళలు, యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో కార్యక్రమం ఉత్సవ వాతావరణంలో కొనసాగింది.

## రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించాలి

**- స్థిర ఆదాయానికి సమీకృత వ్యవసాయం ఉత్తమ మార్గం**
**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





**లక్ష్మీదేవిపల్లి ఫిబ్రవరి 02 (మనం న్యూస్):** రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయం సాధించేందుకు సమీకృత వ్యవసాయ విధానం ఉత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగు గ్రామంలో రైతు పడిగా ప్రశాంత్ ఏర్పాటు చేసిన సమీకృత వ్యవసాయ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అమలు చేస్తున్న సమీకృత, ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆయన పరిశీలించారు. ఈ సమీకృత వ్యవసాయ కేంద్రంలో ఆకుకూరలు, మునగతో పాటు వివిధ రకాల పండ్ల మొక్కలను పూర్తిగా డ్రిప్ ఇరిగేషన్ విధానంలో సాగు చేస్తున్న తీరును కలెక్టర్ ప్రశంసించారు. నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నందుకు రైతు పడిగా ప్రశాంత్‌ను అభినందించారు. అలాగే యూనిట్‌లో కొనసాగుతున్న కొర్రమీను చేపల పెంపకం, మేకల పెంపకం, బ్యాక్‌యార్డ్ మదర్ యూనిట్, డక్స్ యూనిట్‌లను కూడా పరిశీలించి, వాటి నిర్వహణపై రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ తరహా సమీకృత వ్యవసాయ యూనిట్లు జిల్లాలోని ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని కలెక్టర్ అన్నారు. అనంతరం మైలవరం గ్రామంలో రైతు మాడె కృష్ణవేణి ఏర్పాటు చేసిన కౌజు పిట్టల యూనిట్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ యూనిట్‌ను కేవలం రూ.25,000 తక్కువ పెట్టుబడితో షెడ్ నిర్మాణం, ఫెన్సింగ్, కౌజు పిల్లలు, ఫీడ్ మరియు అవసరమైన పరికరాలతో ఏర్పాటు చేసిన విధానాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. తక్కువ పెట్టుబడితో గ్రామీణ మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ యూనిట్లను జిల్లాలో విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని, జిల్లాలో ఈ విధంగా 500 కౌజు పిట్టల యూనిట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మైలవరం గ్రామానికి చెందిన యువ రైతు కుంజా సందీప్ అమలు చేస్తున్న ప్రకృతి సేంద్రియ వ్యవసాయ విధానాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... సమీకృత వ్యవసాయ విధానం రైతులకు స్థిరమైన, నిరంతర ఆదాయాన్ని అందించే ఉత్తమ మార్గమని తెలిపారు. ఒకే వ్యవసాయ క్షేత్రంలో పంటల సాగుతో పాటు పశు పోషణ, పక్షుల పెంపకం, చేపల పెంపకం వంటి అనుబంధ కార్యకలాపాలను సమన్వయంతో చేపట్టడం వల్ల సాగులోని ప్రమాదాలు తగ్గి లాభాలు పెరుగుతాయని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగునీటి పద్ధతుల వినియోగంతో నీటి వృథా తగ్గి దిగుబడులు మెరుగుపడతాయని అన్నారు. తక్కువ పెట్టుబడితో కౌజు పిట్టల యూనిట్లు, బ్యాక్‌యార్డ్ యూనిట్లు, సేంద్రియ వ్యవసాయం వంటి కార్యక్రమాలు గ్రామీణ యువత, మహిళలకు మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. జిల్లాలో ఈ తరహా మోడల్ యూనిట్లను విస్తృతంగా ఏర్పాటు చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకయ్య,సంబంధిత శాఖల అధికారులు, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్ కాలనీలో బతుకమ్మ ఘాట్ పరిసరాల శుభ్రత కార్యక్రమం





**చుంచుపల్లి,ఫిబ్రవరి 2 ( మనం న్యూస్) :** విద్యానగర్ కాలనీ చింతలచెరువు సమీపంలో ఉన్న బతుకమ్మ ఘాటు వద్ద మరియు దాని చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శాంతి శ్రీ, ఉపసర్పంచ్ వాసిరెడ్డి మురళి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా ఘాటు ప్రాంతంలో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర అనవసర పదార్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. బతుకమ్మ పండుగ సమయంలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చే నేపథ్యంలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సర్పంచ్ శాంతి శ్రీ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా సహకరించాలని కోరారు. ఉపసర్పంచ్ వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ శుభ్రత కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు, పారిశుధ్య సిబ్బంది, స్థానికులు పాల్గొని తమ వంతు సహకారం అందించారు.

## చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో 'ఎరైవ్ ఎలైవ్--2026' అవగాహన కార్యక్రమం




**చుంచుపల్లి, ఫిబ్రవరి 2 (మనం న్యూస్) :** రహదారి ప్రమాదాలను తగ్గించి, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో 'ఎరైవ్ ఎలైవ్--2026' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్హెచ్ఓ రవికుమార్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్హెచ్ఓ రవికుమార్ మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించి ప్రయాణించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని సూచించారు. వేగ నియంత్రణ పాటించడం, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. 'ఎరైవ్ ఎలైవ్--2026' కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలన్నదే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి, భద్రతా చర్యల ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమం ప్రజల నుంచి మంచి స్పందన పొందిందని పోలీసులు తెలిపారు.

# నిండు ప్రాణం ఖరీదు 3 లక్షలా..!

- వెలకట్టిన ప్రైవేట్ వైద్యుడు
- కేటీపీఎస్ ఉద్యోగి మృతి వెనక మర్మం ఏంటి
- వీధిన పడ్డ కుటుంబం




**పాల్వంచ, ఫిబ్రవరి 2(మనం న్యూస్):** కేటీపీఎస్ సివిల్ విభాగంలో ఆర్టిజన్ గా విధులు నిర్వహిస్తున్న అనపర్తి నాగేశ్వరరావు మృతి మిస్టరీగా మారింది. వైద్యుని నిర్లక్ష్యం వల్లే నాగేశ్వరరావు మృతి చెందాడని కుటుంబ సభ్యులు, స్థానికులు శనివారం అర్ధరాత్రి వరకు ఆందోళన చేపట్టారు. మృతిపై సమగ్ర విచారణ జరపాలని పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. పట్టణ ఎస్ హెచ్ ఓ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది ఆందోళనకారులకు నచ్చ చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ.. వివాదం సద్దు మనగ లేదు. ఫిర్యాదు చేస్తే.. కేసు నమోదు చేస్తామని పోలీసులు స్పష్టం చేసినప్పటికీ.. మృతికి గల కారణాలు స్పష్టం చేయాల్సిందేనని ఆందోళనకారులు పట్టుబట్టారు.

**మృతి వెనక మిస్టరీ ఏంటి..**

నాగేశ్వరరావు అనారోగ్యంతో వైద్యశాలకెళితే.. మృతదేహాన్ని తమకు అప్పగించారని బంధువులు ఆరోపించారు. అవసరానికి మించి మందులు (హైడోస్), వైద్య సిబ్బంది చికిత్స వల్లే బొబ్బలు వచ్చాయనేది ఆరోపణ. పరిస్థితి విషమించడంతో వైద్యుని సూచన మేరకు ఖమ్మం తరలిస్తుండగా.. మార్గమధ్యంలో మృతి చెందాడని కుటుంబ సభ్యుల ఆరోపణ. తమకు న్యాయం చేయాలని మృతుని భార్య, కుటుంబ సభ్యులు, స్థానికులు వైద్యశాల ఎదుట శనివారం రాత్రి నిరసనకు దిగారు. మృతి వెనక మిస్టరీ దాగుందనేది కుటుంబ సభ్యుల నుండి వినిపిస్తున్న వాదన.

**ప్రాణం ఖరీదు 3 లక్షలా..?**

వైద్య చికిత్స నిర్లక్ష్యంగా సాగిన నేపథ్యంలోనే నాగేశ్వరరావు నిండు ప్రాణం అర్ధాంతరంగా ముగిసిందని స్థానికుల నుండి ఆరోపించారు. ఘటన అనంతరం ఆదివారం నాటకీయ డ్రామా నెలకొంది. వైద్యుని నిర్లక్ష్యం వల్లే దళిత ఉద్యోగి మృతి చెందాడని ఓ ప్రక్క వాదన ఉండగా.. మధ్యవర్తుల ద్వారా సంప్రదింపులు జరిపిన వైద్యశాల సిబ్బంది రూ 3 లక్షలు ముట్ట చెప్పినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉద్యోగి మృతి సహజ సిద్ధం అయితే, నగదు లావాదేవీలు ఎందుకు జరిపినట్లనే వాదన తెరపైకి వచ్చింది.

**వీధిన పడ్డ కుటుంబం..**

ప్రశాంతంగా సాగుతున్న ఆ కుటుంబంలో నాగేశ్వరరావు మృతి బాధిత కుటుంబాన్ని పిడుగుపాటుకు గురి చేసింది. నాగేశ్వరరావుకు భార్య, కూతురు, ఇద్దరు మగ ( ముగ్గురు) పిల్లలు. కూతురుకు వివాహం కాగా, మగ పిల్లలు డిప్లమో, ఇంటర్ చదువుతున్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో.. ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో వీధిన పడ్డట్టయింది.

# బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలి:

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- గ్రామీణ పోలీస్ స్టేషన్ ఆకస్మిక సందర్శన

**పాల్వంచ, ఫిబ్రవరి 2(మనం న్యూస్):**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ను సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. 5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్టికల్స్ వారీగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. ప్రమాద నివారణా చర్యలు



చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం విధులలో ఉన్న సిబ్బంది సమస్యలను తెలుసుకొన్నారు. పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్, టీజీఎస్పీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగోన్నతి(ఎస్ఈ) పొందిన హరిలాల్ నాయక్

- సత్కరించిన తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంఘం
- హాజరైన జిల్లా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు

**పాల్వంచ, ఫిబ్రవరి 2(మనం న్యూస్):** ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన పాల్వంచ గ్రామీణ ప్రాంతానికి చెందిన బంజారా బిడ్డ అంచలంచలుగా ఎదిగిన బానోత్ హరిలాల్ కేటీపీఎస్ ఏడవ దశ కర్మాగారంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ ( ఎస్ ఈ) గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టారు. హరిలాల్ నాయక్ ను తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు హాథిరామ్ నాయక్, ఉపాధ్యక్షులు రాంజీ, స్థానికులు సోమవారం హరిలాల్ నాయక్ స్వగృహం పాల్వంచలో కలిశారు. శాలువాతో సత్కరించారు. బొకే ఇచ్చి, సన్మానించారు. హాతీరామ్, రాంజీ లు మాట్లాడుతూ.. పాండురంగాపురం తండాలో జన్మించిన హరి లాల్, కిన్నెరసాని గురుకుల పాఠశాలలో పదవ తరగతి, ఎటపాకలో మెకానిక్ డిప్లమాలో మొదటి ర్యాంక్, భీమవరం ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ ర్యాంక్ తో ఘనత సాధించారు. అసిస్టెంట్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్ గా పదోన్నతి పొంది, ప్రస్తుతం ఏడవ దశలో



సూపరింటెండెంట్ ఇంజనీర్ ( ఎస్ ఈ )గా పదోన్నతి పొందడం కష్టానికి దక్కిన ఫలితమని తెలిపారు. హరిలాల్ నాయక్ ను ఆదర్శంగా తీసుకొని పాండురంగాపురం తండా, ఇల్లందులపాడు తండా జూనియర్ విద్యార్థులు పదుల సంఖ్యలో ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగాలలో స్థిరపడ్డారని పేర్కొన్నారు. తండ్రి భానోత్ సక్రు (మాజీ సర్పంచ్) ప్రోత్సాహంతో ఈ స్థాయిలో ఉన్నానని హరిలాల్ స్పష్టం చేశారు. కుటుంబసభ్యులలో కూడా వివిధ హోదాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీ మహిళా ఉద్యోగ సంఘ అధ్యక్షురాలు పార్వతి, హరిలాల్ సతీమణి హేమలత, కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

మనం



# పాల్వంచ

పాల్వంచ సిటీ - పాల్వంచ మండలం

## ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం తప్పనిసరి

- ఎంపీడీవో, తహసిల్దార్



**పాల్వంచ, ఫిబ్రవరి 2(మనం న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యం తప్పనిసరిని ఎంపీడీవో బొగ్గ నారాయణ, తహసిల్దార్ దారా ప్రసాద్ లు అన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలపై ఎప్పుడైనా కార్యాలయాలకు రావచ్చని ఎంపీడీవో, తహసిల్దార్ లు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం గ్రామపంచాయతీ సర్పంచ్ లు, మండల స్థాయి అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి లో సర్పంచులు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రభుత్వ పథకాల గురించి అవగాహన, అధికారులతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. సర్పంచులు ప్రజల సమస్యలపై వచ్చినప్పుడు అధికారులు సానుకూల ధోరణితో ఉండాలని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో సర్పంచ్ లకు తెలియకుండా ఎటువంటి పనులు చేపట్టవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఈ శివయ్య, ఏఈ శ్రీనివాస్, ఎంఈఓ శ్రీరామ్మూర్తి, సిడిపిఓ కనకదుర్గ, ఏపీవో పోరండ్ల రంగా, ఏపిఎం మీరాబి, ఎక్సైజ్ ఎస్సై సరిత, ఏఈలు శ్రీకాంత్, మహేశ్వరి, రామకృష్ణ, డాక్టర్ రాజు, వెటర్నరీ డాక్టర్లు రమేష్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధన దృక్పథంతో విద్యార్థులు ముందుకు సాగాలి : జిల్లా కలెక్టర్

- సెమినార్ల బ్రోచర్ విడుదల



**పాల్వంచ, ఫిబ్రవరి 2(మనం న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) పాల్వంచలో నిర్వహించనున్న మూడు జాతీయ స్థాయి సెమినార్లకు సంబంధించిన బ్రోచర్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతులమీదుగా సోమవారం అధికారికంగా ఆవిష్కరించారు. సోమవారం కలెక్టర్ ను కళాశాల బృందం కలిసింది. సెమినార్ కార్యక్రమాలకు హాజరుకావాలని కోరింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ స్థాయి సెమినార్లు విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులకు జ్ఞాన మార్పిడి, పరిశోధనా దృక్పథం విస్తరణకు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కళాశాల ప్రతినిధులు కేటీపీఎస్ 5-6 దశల చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ రావు ను కలసి, ఆహ్వానం పలికారు. అకాడమిక్ కార్యక్రమాల నిర్వహణ పట్ల సీఈ అభినందించారు. విద్యార్థులకు ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఆహ్వాన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ప్రొఫెసర్ పోలారపు పద్మ, కామర్స్ జాతీయ సెమినార్ కన్వీనర్ పారెల్లి శ్రీనివాస్, మ్యాథమెటిక్స్ జాతీయ సెమినార్ కన్వీనర్ పొట్లపు శ్రీనివాసరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డి రమేష్ లు పాల్గొన్నారు. కళాశాల అధ్యాపక బృందం మాట్లాడుతూ.. వివిధ విశ్వ విద్యాలయాలు, కళాశాలల నుండి అకాడమిషియన్లు, పరిశోధకులు, విద్యార్థులు ఈ మూడు జాతీయ స్థాయి సెమినార్లలో పాల్గొని, కార్యక్రమాలను విజయ వంతం చేయాలని ఆహ్వానం పలికింది. బ్రోచర్ ఆవిష్కరణకు సహకరించిన జిల్లా కలెక్టర్, చీఫ్ ఇంజనీర్ లకు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

మనం




# అశ్వారావుపేట

అశ్వారావుపేట - దమ్మపేట - అన్నపురెడ్డిపల్లి - చంద్రుగొండ - ములకలపల్లి

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : సర్పంచ్



**ములకలపల్లి, ఫిబ్రవరి 2 ( మనం న్యూస్ ):** వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని జగన్నాథపురం సర్పంచ్ కుంజా వినోద్ కోరారు. హలో శుభోదయం లో భాగంగా సోమవారం ఆయన జగన్నాథపురం గ్రామపంచా యతీ వీధిలో పర్యటించారు. అక్కడక్కడ పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ద్వారా మెరుగైన జీవన విధానాన్ని పొందవచ్చు అని తద్వారా ఆదర్శ గ్రామపంచాయతీగా ఉండగలమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామాచారి కొప్పుల రాంబాబు సెక్రెటరీ ఇబ్రహీం పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**పాల్వంచ, ఫిబ్రవరి 2(మనం న్యూస్):** విద్యుత్ మరమ్మత్తుల కారణంగా మంగళవారం పట్టణ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు.

మంగళవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గట్టాయిగూడెం, కిన్నెరసాని రోడ్డు, సీతారాంపట్నం, కరకవాగు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

## జిల్లా జడ్జి మడవ వెంకటేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసిన న్యాయవాదులు



**దమ్మపేట,ఫిబ్రవరి 02 (మనం న్యూస్) :** సోమవారం నాడు కూకట్‌పల్లి జిల్లా న్యాయస్థానంలో జిల్లా జడ్జి మండవ వెంకటేశ్వరరావు,ని మర్యాద పూర్వకంగా దమ్మపేట సీనియర్ న్యాయవాది గొంది మురళి మోహన్,న్యాయవాదులు షేక్ దర్గావలి,గోళ్ల భవాని కృష్ణ యాదవ్, దిలీప్ ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది శ్రీ గొంది మురళీమోహన్, జిల్లా జడ్జి,ని పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించి,వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపాలిటీ ముందు టిడిపి నిరసన



**వైరా, ఫిబ్రవరి 02 (మనం న్యూస్):** మున్సిపల్ ఎన్నికల కోడ్ దృష్ట్యా జాతీయ,ప్రాంతీయ పార్టీల నాయకుల విగ్రహాలను దిమ్మెలకు, స్తూపాలను కనిపించకుండా ఉంచటం సహజమే అయినప్పటికీ మహానటుడు, టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు విగ్రహాలను పాత గోనె బస్తాలతో మూయించి అవమాన పరిచినందుకు వైరా మున్సిపాలిటీ ముందు టిడిపి నేతలు నిరసన తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని కమీషనర్ గురులింగం కు వ్యతిరేకంగా నిలదీస్తూ ధర్నా నిర్వహించారు. ఎన్ టి ఆర్,ఇతర జాతీయ ప్రాంతీయ నాయకుల విగ్రహాలను కమీషనర్ అవమానపరిచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న వైరా ఎస్ఐ పి రామారావు మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని టి డి పి నాయకులను ఒప్పించారు. ఎస్ఐ రామారావు కమీషనర్ యు గురులింగం తో మాట్లాడి విగ్రహాలను పాత గోనె బస్తాలతో మూసి వెయ్యటం సరికాదని వెంటనే వాటిని తొలగించి ప్రక్షాళన చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నియోజక వర్గ ఇంచార్జి చెరుకూరి చలపతి రావు మాట్లాడుతూ విగ్రహాలను అవమాన పరచటం కాదని మొత్తం తెలుగు జాతిని అవమాన పరిచినట్లు భావిస్తున్నామని, కమీషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వైరా పట్టణ అధ్యక్షులు బొల్లేపల్లి శ్రీనివాసరావు, నాయకులు సురేంద్ర, రామారావు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో గోల్డ్ మెడల్స్ సాధిస్తున్న బొర్రా సాత్విక, సుశాంత్

**దమ్మపేట,ఫిబ్రవరి 02 (మనం న్యూస్):** దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామవాసి ఖమ్మం అసిస్టెంట్ లైన్మెన్ గా పనిచేస్తున్న బొర్రా ప్రసాద్, మహాలక్ష్మి దంపతులకు 12 సంవత్సరాల వయస్సు గల బొర్రా సాత్విక అనే ఆరోవ తరగతి చదువుతున్న కుమార్తె, 10 సంవత్సరాలు వయస్సు గల బొర్రా సుశాంత్ అనే ఐదోవ తరగతి చదువుతున్న కుమారుడు కలరు. వీరు ఇరువురు ఖమ్మం బిబిఎం హై స్కూల్ లో చదువుతూ అతి చిన్న వయస్సులోనే కరాటేలో ఉత్తమ ప్రతిభ చూపుతున్నారు. ఫిబ్రవరి 1వ తేదీన వరంగల్ లో పోచమ్మ గుడి వద్ద ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ లో ఇద్దరు పిల్లలు బాలుర, బాలికల విభాగాలలో గోల్డ్ మెడల్ లు సాధించారు. జనవరి 4వ తేదీ ఖమ్మంలో న్యూ విజన్ స్కూల్ లో నిర్వహించిన సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ లో ఇద్దరూ గోల్డ్ మెడల్ లు సాధించారు. 2025వ సం. ఫిబ్రవరి 02వ తేదీన ఖమ్మం వర్తక సంఘం భవనంలో, ఆగష్టు 03 వ తేదీ ఎం.బి గార్డెన్ లో నిర్వహించిన పోటీలలో కూడా గోల్డ్ మెడల్ లు, ట్రోఫీ లు, సర్టిఫికెట్ లు పొందిన అక్క, తమ్ముడు లకు కరాటే పోటీలలో విజయం సాధిస్తున్న తీరుకు పాఠశాల యాజమాన్యం



కాంతారావు, కరాటే కోచింగ్ సి.హెచ్ రమేష్, నాగుపల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు కందిమళ్ళ లక్ష్మీనారాయణ, సర్వేశ్వరరావు, దేశిరెడ్డి శ్రీనివాసరెడ్డి సాత్విక, సుశాంత్ లకు ప్రశంసలు తెలిపారు.

## అబద్ధం అంటే రేవంత్ రెడ్డి- దగా కోర్ కాంగ్రెస్ పార్టీ

- కల్లబొల్లి కబుర్లు చెప్పి ప్రజల్ని మోసం చేయటమే కాంగ్రెస్ పార్టీ పని
- 420 హామీలు... ఆరు గ్యారంటీలు ఏమైనాయి...?
- కారు గుర్తు వేగంగా పెరుగుతుంటే తట్టుకోలేక పోతున్నరు
- టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ఉప్పలవెంకటరమణ

**అశ్వారావుపేట, ఫిబ్రవరి 2(మనం న్యూస్ ) :** అబద్ధం అంటే రేవంత్ రెడ్డి –దగాకోరు కాంగ్రెస్ పార్టీ అని అనేక రకాల కల్లబొల్లి కబుర్లు చెబుతూ ప్రజలకు మాయమాటలు చెప్పటమే తప్ప చేసింది ఏమీ లేదని బి ఆర్ఎస్ పార్టీ అశ్వారావుపేట ఇన్చార్జ్ ఉప్పల వెంకటరమణ అన్నారు. సోమవారం నాడు అశ్వరావుపేటలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. అశ్వరావుపేట మున్సిపాలిటీని ఏర్పాటు చేసింది కేసీఆర్ అని అన్నారు. అదేవిధంగా షుగర్ పేషెంట్లకు డయాలసిస్ సెంటర్లు,సెంట్రల్ లైటింగ్ 185 కోట్లు పెట్టి పామాయిల్ ఇండస్ట్రీని తీసుకొచ్చిన ఘనత బి ఆర్ఎస్ ప్రభుత్వానికి అని మరోసారి గుర్తు చేశారు. గోదావరి జలాలు ఒడిసి పట్టుకొని అశ్వారావుపేట కు సీతారామ ప్రాజెక్టు ద్వారా పంట పొలాలకు సాగునీరు అందించే పనులు తీసుకురావటం ప్రజలు చూస్తున్నారని అన్నారు. సిరిసిల్ల సిద్దిపేట తరహాలోని ప్రాధాన్యతగా అశ్వరావుపేట ను కూడా అభివృద్ధి పథంలో నడిపించారాని ప్రజలు గమనించాలని కోరారు. 420 హామీలు ఆరు గారెంటీలు ఏమైనాయి అడుగుతున్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తానన్నారు. అశ్వరావుపేట సాక్షిగా దాచి పెట్టుకోమన్న గ్యారెంటీ కార్డు బట్టి విక్రమార్క నీ అడుగుతున్న 100 రోజులు దాటి 25 నెలలు అయింది నీ గ్యారెంటీలు, నీ గ్యారెంటీ కార్డు ఎక్కడ పెట్టుకోవాలి..? అని మున్సిపాలిటీ ప్రజలు అడుగుతున్నారు అని అన్నారు. ఈ రకంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని తెలిపారు. కెసిఆర్ ఒక నమ్మకం కేసీఆర్ అంటే ఒక భరోసా అని అన్ని రంగాల్లో ప్రజలకు



న్యాయం చేసే వ్యక్తి కేసీఆర్ అని మరోసారి తెలిపారు.

బి ఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కనపడతా ఉందని, బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు కారు గుర్తుపై ఓటర్లు ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అధికార రాజకీయ పార్టీకి తొత్తులుగా అధికారులు పనిచేస్తున్నారని త్వరలోనే వాళ్ళని ప్రజాక్షేత్రంలో నిలబెట్టే రోజు తప్పక వస్తుందని ఆయన హెచ్చరించారు. మునిసిపాలిటీ గెలిచిన తర్వాత సిసి రోడ్లు డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్లు అన్ని పార్టీలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చారు . అశ్వరావుపేటలో కోతుల బెడద ఎక్కువగా ఉండటంతో అశ్వారావుపేట మున్సిపాలిటీ ప్రజలు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారని అశ్వరావుపేట పరిసర ప్రాంతాల్లో కోతులను పట్టుకొని అడవులు వదిలిపెట్టి కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చ నాగేశ్వరరావు,తాటి వెంకటేశ్వర్లు బి ఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ జుజ్జూరు వెంకన్న బాబు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి రమణారావు, సీతారామస్వామి, రాజమోహన్ రెడ్డి,కాసాని చంద్రమోహన్, కాసాని పద్మ,వాగ్గేల పూజ, మాజీ ఎంపీపీ శ్రీరామ్ మూర్తి, మాజీ సర్పంచ్ రాజశేఖర్, సంక ప్రసాద్, మోటూరి మోహన్ జక్కుల రాంబాబు,తెలుగుదేశం పార్టీ నాయకులు కట్రం స్వామి దొర, నార్లపాటి శ్రీనివాసరావు, ఉప్పల బ్రహ్మేంద్రరావు, నానీ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుజాతనగర్ పీఎంఎస్‌హెచ్‌ఆర్ఐ జడ్పీ హెచ్‌ఎస్‌లో లెప్రసీ అవేర్‌నెస్ కార్యక్రమం

**సుజాతనగర్, ఫిబ్రవరి 2:(మనం న్యూస్):** లెప్రసీ అవేర్‌నెస్ పక్షోత్సవాల సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారాం గారు సోమవారం పీఎంఎస్ హెచ్‌ఆర్ఐ జడ్పీహెచ్ఎస్ సుజాతనగర్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో లెప్రసీ అవేర్‌నెస్ ప్రతిజ్ఞ చేయించి, లెప్రసీ, టిబి, పౌష్టికాహార లోపం వంటి ఆరోగ్య సమస్యలపై విద్యార్థినీ–విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే చేతులు శుభ్రంగా కడుక్కోవడం ఎంత ముఖ్యమో సోదాహరణతో వివరించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి గారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే. పూర్ణమ్మ, డి. నరసింహారావు, సునీత, ఎస్. హరిప్రసాద్,



శివరామకృష్ణ, చంద్రమౌళీశ్వర్ రెడ్డి, శ్రీవాణి, సరోజినీ, ధరణి, శకుంతల, వెంకటరమణ, ఎల్. శ్రీనివాస్, పద్మావతి, సురేష్, శోభన్ బాబు, ప్రేమ్, వెంకట్ గార్లతో పాటు పాఠశాల సిబ్బంది యశోద గారు, సుజాతనగర్ పీహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# 23వ వార్డులో ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రచారం





**ఇల్లందు, ఫిబ్రవరి 02 (మనం న్యూస్)** : ఇల్లందు మున్సిపాలిటీ 23వ వార్డులో సోమవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు. ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయన్నారు. పదేళ్లుగా ఎదురుచూస్తున్న మహిళా సోదరీమణుల సొంత ఇంటి కలను ప్రజా ప్రభుత్వంలో నెరవేర్చాం. అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇంకా మూడు విడుతలు ఇస్తామన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పేద ప్రజలకు అనుమలు చేస్తున్న సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. ఇల్లందు మున్సిపాలిటీలో ప్రతిపక్ష పార్టీలతో పోటీ లేదు, మా పనితీరుకు ప్రజలు ఇచ్చే మార్కులతో పోటీ అనిఅన్నారు.

# 18 వార్డుల్లో బిజెపి పోటీ



**ఇల్లందు, ఫిబ్రవరి 02 (మనం న్యూస్)** : ఇల్లందు బీజేపీ పట్టణ మున్సిపల్ ఎన్నికల కార్యాలయంలో 18 మంది బీజేపీ అభ్యర్థులకు 'బి' ఫారం లు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంస్థాగత ఇంచార్జ్ డా: విజయ చంద్రారెడ్డి, ఇల్లందు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ వక్కలంక సుబ్రహ్మణ్యం, జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ చంద్ర రెడ్డి, మాట్లాడుతూ ఎట్టకేలకు ఇల్లందు బీజేపీ సైన్యంలో ఇల్లందులో కొత్త ఒరవడి మొదలైంది ఇంత కాలానికి ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో 18 మంది అభ్యర్థులు పోటీలో నిలబట్టవే చరిత్ర లో ఇది మొదటిసారి ఎంతమంది విజయం సాధిస్తారో అనేది పక్కన పెడితే గట్టి పోటీకి 18 మంది అభ్యర్థులు నిలబట్టం బిజెపి సత్తా ని ఇల్లందులో 18 మంది అభ్యర్థులు నిలబడటం హర్షించదగ్గ విషయమని జిల్లా నేతలు కొనియాడారు. 18 మంది అభ్యర్థులు విజయం సాధించాలని,కేంద్రప్రభుత్వం ఇస్తున్న 15 ఫైనాన్స్ నిధుల కొరకే అని కాబట్టి మున్సిపల్ ఎన్నికలలో ఓటు అడిగే హక్కు కేవలం బీజేపీ కి మాత్రమే ఉందని,పేద ప్రజలు ప్రతిరోజూ తినే బియ్యం,వండుకునే గ్యాస్,నుండి వీధి లైట్లు,సిసి రోడ్లు, మొదలుకొని మరణించిన వారి చివరి అంత్యక్రియలు జరిగే వైకుంఠ దామాలు దాకా కేంద్ర బీజేపీ ప్రభుత్వ నిధులతోనే ఏర్పాటయినందున బీజేపీ కే ప్రజలు ఓటేయాలని కోరారు,బీజేపీ నీ గెలిపిస్తే మా బొగ్గు శాఖ మంత్రి వర్యులు కిషన్ రెడ్డి, ద్వారా కొత్త గనులు,అదే విధంగా ఇల్లందు కు ప్యాసింజర్, రైలు, తెప్పిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఏదైనా కేంద్రప్రభుత్వం వల్లనే సాధ్యమని ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని,ఇక అధికారం లో లేని బి ఆర్ ఎస్, తో అసలు ఉపయోగమే ఉండదని అంటూ మేం చెప్పిన విషయాలు అబద్ధమైతే ఎవరైనా ఈ ప్రభుత్వ ప్రతినిధి చాలెంజ్ చేస్తే నిరూపించడానికి సిద్ధమని బీజేపీ గెలుపు,ఇల్లందు అభివృద్ధికి మలుపు అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్య వర్గ సభ్యులు మావునూరి మాధవ్, జిల్లా ఓబీసీ నాయకులు శాసనాల రామయ్య,నియోజకవర్గ కన్వీనర్ గోపి కృష్ణ,రాష్ట్ర గిరిజన మోర్చ నాయకులు భుక్య శ్రీను,జిల్లా అధికార ప్రతినిధి, ఇల్లందు మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ దోమల మహేశ్వర్, కో కన్వీనర్లు. సేనాపతి మురళీ కృష్ణ, రేవల్ల సందీప్ లు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన డిఆర్డిఏ పిడి విద్యా చందన

**ఇల్లందు, ఫిబ్రవరి 02 (మనం న్యూస్)** : ఇల్లందు మండల సిఎస్పి బస్తీ గ్రామపంచాయతీలో సోమవారం ఉపాధి హామీ పనులను డిఆర్డిఏ విద్యా చందన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ని మీటర్ లోతు వెడల్పు తీయాలి అనే దాని మీద అవగాహనా కలిపించారు. అదేవిధంగా ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉంచుకోవాలి అని తెలియజేసారు, ఈ కార్యక్రమం లో భాగంగా సర్పంచ్ మోకాళ్ళ లావణ్య కృష్ణ ప్రసాద్, తన పరిశీలనలో ఉన్న ప్రజలసమస్యలను గురించి డిఆర్డిఏ తో చర్చించారు. అదే విధంగా కొత్త కార్డ్ లు కూడా మంజూరు చేయవలసింది గా కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో ధల్సింగ్ ,ఎపిఓ వెంకటేశ్వర్లు, సర్పంచ్ లావణ్య కృష్ణ ప్రసాద్, ఉపసర్పంచ్, సెక్రటరీ, వార్డ్ మెంబెర్స్ పాల్గొన్నారు.

# సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించండి



**ఇల్లందు, ఫిబ్రవరి 02 (మనం న్యూస్)** : ఫిబ్రవరి 11న జరగనున్న మునిసిపాలిటీ ఎన్నికలలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నుండి పోటీ చేసిన 1వ వార్డు గణపారపు వెంకట నరసయ్య, 2వ వార్డు వంగ ఉపేంద్ర, 9వ వార్డు రేళ్ళ నాగలక్ష్మిలను గెలిపించాలని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు, గౌని ఐలయ్యలు పిలుపునిచ్చారు. సోమవారం ఇల్లందు ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో పట్టణ కార్యదర్శి ఎండి.రాసుద్దీన్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల జనరల్ బాడీలో వారు పాల్గొని మాట్లాడుతూ నేడు ఎన్నికలు రాజకీయ వ్యాపారంగా మారాయని, అవకాశవాద రాజకీయాలు అవలంబిస్తున్నారని అన్నారు. అంగబలం,ఆర్థిక బలంతో అధికారం కోసం అర్రులు చాస్తూ అవినీతికి దారులు వేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా పాలన పేరుతో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, 6 గ్యారంటీల అమలు లో వైఫల్యం చెందిందని, దీనికి తోడు టిఆర్ఎస్ పార్టీ పొత్తులు జిత్తులతో మరోసారి ప్రజలను మోసపుచ్చడానికి మన ముందుకు వస్తుందని విమర్శించారు.ఇలాంటి పరిస్థితుల్లోనిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థులను 1,2,9వ వార్డులలో పోటీలో నిలిపామని వీరిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోసిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కొక్కు సారంగపాణి, జె.సీతారామయ్య, ఏఐకెఎమ్ఎస్ జిల్లా కన్వీనర్ మోకాళ్ళ రమేష్,ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా కమిటీ అధ్యక్షులు రావూరి ఉపేందర్ రావు, న్యూడెమోక్రసీ పట్టణ నాయకులు కొప్పుల శ్రీనివాస్,మండల వెంకన్న,రాసాల లింగం, మండల వీరయ్య, డి.మోహన్ రావు,గూళ్ళ సదయ్య,రామిశెట్టి నరసింహారావు,వార్డు అభ్యర్థులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం..



# ఇల్లందు

ఇల్లందు మున్సిపాలిటీ - ఇల్లందు మండలం - టేకులపల్లి - కామేపల్లి

# బిఆర్ఎస్‌లోకి 50 కుటుంబాల చేరిక

## పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ఆర్జెసి,కృష్ణ



**ఇల్లందు, ఫిబ్రవరి 02 (మనం న్యూస్)** : భారత రాష్ట్ర సమితి ఇల్లందు నియోజకవర్గ కార్యాలయం నందు ఇల్లందు మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జ్ భానోత్ హరిప్రియ నాయక్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ఆర్జెసి కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం సోషల్ మీడియా వారియర్ బల్లెం సోలోమెన్, మూడవ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కె పాషా, 50 కుటుంబాల వారు గులాబీ పార్టీలోకి చేరడం జరిగింది. పార్టీలోకి చేరిన బల్లం సోలమన్, కి మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ ఆర్ జె సి కృష్ణయ్య, గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ పార్టీ కోసం పార్టీ పటిష్ట నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసే వారికి ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది.

# లాక్ అప్ డెత్ కారకులైన పోలీసులను సస్పెండ్ చేయాలి : నల్లగట్ల వెంకన్న మాదిగ



**టేకులపల్లి, జనవరి 2( మనం న్యూస్)**: సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు పోలీస్ స్టేషన్ లో కర్ల రాజేష్ అనే దళిత యువకుల్ని అకారణంగా అరెస్టు చేసి లాక్ అప్ లో చిత్ర హింసలు పెట్టి కొట్టడం వల్ల చనిపోయాడు, రాజేష్ మృతికి కారకులైన ఎస్ఐ, సీఐ డి.ఎస్.పి ఎస్పీ సహా అందరూ బాధ్యులేనని వీరిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ ఆరోపించారు. తెలంగాణలోని ప్రజా పాలన ప్రభుత్వంలో దళితులను పోలీస్ స్టేషన్లో పోలీసులు కొట్టి చంపితే ఇంతవరకు పోలీసు అధికారులను సస్పెండ్ చేయకపోవడం ఎంతో శోషనియమన్నారు. ఈ కేసును నీరు గార్చటం కోసం స్థానిక కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన పోలీసులు సస్పెండ్ అయ్యేంతవరకు, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకుఎమ్మార్పీఎస్ పోరాటం ఆపదని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం జనవరి 5వ తారీఖున జరిగే ఎస్పీ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుక్కముడి శంకర్ మాదిగ, కోట రవి మాదిగ, ఇస్రం శంకర్ మాదిగ, కనకం శ్రీనివాసరావు మాదిగ పాల్గొన్నారు

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్ పోటీలు : ఎంపిడిఓ



**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 2(మనం న్యూస్)**: గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రూరల్ మండలం ఎంపీడీవో రవికుమార్ తెలిపారు. మండల పరిధిలోని మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఐదు కస్టర్ల సీఎం కప్పు పోటీలను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. కామంచికల్లు యంపిపాలెం చింతపల్లి తల్లంపాడు మంగళ గూడెం క్లస్టర్ల స్థాయి క్రీడాకారులు మండల స్థాయి పోటీలో పాల్గొంటారని ఆయన తెలిపారు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి పోటీల్లో పాల్గొనాలని ఆయన సూచించారు ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా మండల విద్యాశాఖ అధికారి యం శ్రీనివాస్ సర్పంచ్ మేకల సత్యనారాయణ ఉపసర్పంచ్ అనిల్ గొల్లపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు బొడ్డు కోటయ్య వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# భద్రాచలం

భద్రాచలం - దుమ్ముగూడెం

## భద్రాచలంలో లా కళాశాల ఏర్పాటు చేయాలి

### ఐటిడిఏ ఎదుట రిలే దీక్షలు ప్రారంభం..



**భద్రాచలం ,జనవరి 2( మనం న్యూస్):** భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ గొండ్వా నా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఐటిడిఏ ధర్నా చౌక్ ఎదుట రిలే దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షనుద్దేశించి తెలుగు రాష్ట్రాల సంఘం రాష్ట్రకన్వీనర్ సోందే వీరయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో, మైదాన ప్రాంతాలలో ప్రైవేట్ లా కాలేజీలకు ప్రభుత్వం అనుమతులు ఇస్తుందని, కానీ షెడ్యూల్ ఏరియా ప్రాంతాలలో ఆదివ జాతుల నిరుద్యోగులు లా చదువుకోవడానికి మాత్రం ప్రభుత్వం లా కాలేజ్ ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వరుస్తుందని ఆరోపించారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో 109 జీవో ఎక్సైజ్ శాఖలో 124 జీవోను అమలు చేసి, స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ప్రముఖంగా ఆదిమ జాతులు, సాంప్రదాయ విధానాలతో జీవనాన్ని కొనసాగించుకుంటారని, దురదృష్టవశాత్తు మార్కెట్లో ప్రతి వస్తువు కలితి మయం అయిందని, పూర్వం పెద్దల కాలంలో కల్తీ లేని స్వచ్ఛమైన తాటికల్లు, ఈత కల్లు ఉండేవి. వాటి స్థానంలో కల్తీ మద్యం వచ్చేసిందని. నేటి యువత కల్తీ మద్యం సేవించడం వలన ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారని, మరోపక్క ఆయా కుటుంబాలు చిన్న భిన్నం అవుతున్నాయని అన్నారు.ఈ సమస్యను ప్రభుత్వం గంభీరమైన సమస్యగా భావించాలని, ముఖ్యంగా గిరిజన సంక్షేమ శాఖ వారు ఈ సమస్యపై దృష్టి సారించేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిషా గ్రామసభల్లో చర్చ జరిపే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, ఆదిమ జాతుల అమాయ కత్వాన్ని ఆసరాగా చేసుకొని కల్తీ మద్యాన్ని వారికి విక్రయిస్తూ మద్యం వ్యాపారులు దోసుకుంటున్నార,ని ప్రజాపాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కల్తీ మద్యాన్ని, బెల్టు షాపులను నిర్మోలించాలి, అలాగే ప్రొబిహిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బెల్టు షాపులకు కొమ్ముకాస్తున్న మద్యం సిండికేట్ వ్యవస్థను పూర్తిగా నిర్మోలించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ. సున్నం సుబ్బయ్య.. పాయం సన్యాసి కారం సాయమ్మ. కారం సుధా. కారం లక్ష్మి. సున్నం సమ్మక్క. పొడియం రామ క్క సోడి వెంకటేశ్వర్లు.తదితరులు పాల్గొన్నారు..

## ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు : పిఓ



**భద్రాచలం,ఫిబ్రవరి 2 మనం న్యూస్):** 2025-26 విద్యా సంవత్సరమునకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని అన్నీ ప్రభుత్వ,ఎయిడెడ్ పాఠశాలలలో 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్య నభ్యసిస్తున్న గిరిజన విద్యార్థినీ,విద్యార్థులు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు రీరీర్ట్బ్రజ్బ్రుబ్రుబ్రుఇటటుభిజజౌరి.జీ అనే వెబ్-సైటు ద్వారా ఆన్లైన్ చేసుకోవలెనని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. 'న్యూ-స్కీమ్ డేస్-స్కాలర్స్' ద్వారా 5 నుండి 8 తరగతుల వరకు చదువుతున్న బాలురకు ఖు 1,000/-బాలికలకు రూలు 1,500/- సంవత్సరమునకు మంజూరీ అవునని, మరియు 'రాజీవ్ విద్యా దీవెన స్కిమ్' ద్వారా 9 10 తరగతులు చదువుతున్న డేస్- స్కాలర్స్ కు ఖు 2,250/- హాస్టలర్స్ కు రూలు 4,500/- సంవత్సరమునకు మంజూరీ అవునని, కావున విద్యార్థులు కుల, ఆదాయ ధ్రువ పత్రములు మరియు బ్యాంక్ పాస్ పుస్తకము లతో పైన తెలిపిన వెబ్ సైటు ద్వారా ఈ స్కీమ్ నందు తేదీ: 31/03/2026 చివరి గడువు లోపు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెననీ ఆయన కోరారు.

## పెరాలసిస్తో బాధపడుతున్న వ్యక్తికి మానవతా చేయూత

### చేతన మీసేవ నిర్వాహకుడు రంజిత్ నాయక్ ఆర్థిక సహాయం



**భద్రాచలం, ఫిబ్రవరి 2 (మనం న్యూస్):** భద్రాచలం పట్టణానికి చెందిన రవీందర్ అనే వ్యక్తి పెరాలసిస్తో బాధపడుతూ ఉపాధి కోల్పోయి, కుటుంబ పోషణకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, చేతన మీసేవ నిర్వాహకుడు భుక్యా రంజిత్ నాయక్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఇద్దరు కుమార్తెలకు తండ్రి అయిన రవీందర్ అనారోగ్య కారణంగా పని చేయలేని పరిస్థితిలో ఉండటంతో కుటుంబ అవసరాలు, వైద్య ఖర్చులు భారం అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న భద్రాచలం పట్టణంలోని చేతన మీసేవ నిర్వాహకుడు భుక్యా రంజిత్ నాయక్ను రవీందర్ కుటుంబ సభ్యులు ఆశ్రయించగా, ఆయన వెంటనే స్పందించి చికిత్స కోసం నగదు సహాయం అందించారు. అదనంగా కుటుంబ ఆహార అవసరాల కోసం 50 కిలోల బియ్యం, పిల్లల విద్యకు ఆటంకం కలగకుండా నోట్బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ నాయక్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి వీలైనంత మేర మానవతా కోణంలో సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు చేయూత అందిస్తే వారికి కొత్త ఆశ కలుగుతుందని పేర్కొన్నారు. దాతలు ముందుకు వచ్చి రవీందర్ కు సహాయం చేయగలరని అన్నారు .

## బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు



**కొత్తగూడెం, ఫిబ్రవరి 2(మనం న్యూస్):** కొత్తగూడెంకు చెందిన కాంగ్రెస్ నాయకులు తలుగు అనిల్, తలుగు శాంతలు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ లో చేరారు. కొత్తగూడెం ప్యూన్ బస్తీకి చెందిన అనిల్ 5వ వార్డ్ మాజీ కౌన్సిలర్ కాగా, శాంతి 13వ డివిజన్ నుంచి ఇప్పుడు కార్పొరేటర్ గా పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావులు కొత్తగూడెం తెలంగాణ భవన్ లో సోమవారం సాయంత్రం అనిల్,శాంత తదితర 100 మందికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

### నేడు మారాయి గూడెంలో వనదేవతల

## సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం

### 4 రాష్ట్రాల నుండి వేలాదిగా తరలి రానున్న భక్తులు జాతరకు విస్తృత ఏర్పాట్లు






జాతరకు విస్తృత ఏర్పాట్లు

మారాయి గూడెం లో ఐదు రోజులపాటు జరిగే మినీ మేడారం

**దుమ్ముగూడెం ఫిబ్రవరి 2 (మనం న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ చత్తీస్గడ్ మూడు రాష్ట్రాల సరిహద్దులలో గల మారాయి గూడెం లో తరతరాలుగా కులువైయున్న ఆదివాసీల ఆరాధ్య దైవాలు వనదేవతలు సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా ప్రారంభం కానుంది. దేవర బాలలు సోడి శాంతమ్మ అచ్చమ్మలు, జాతర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ జాతర మహోత్సవమునకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. ఫిబ్రవరి 3వ తేదీ మంగళవారం మండ మేలు గట్టు ఘట్టంతో ఈ జాతర ప్రారంభమవుతుంది. 4 వ తేదీ బుధవారం ఒక్కపొద్దు ( రాత్రి 10 గంటలకు ) నిస్సానులు, సారలమ్మ గుడికి విచ్చేయును. 5వ తేదీ నిండు జాతర మధ్యాహ్నం 12 గంటలకు వనదేవత గుడికి రానుండగా అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు తల్లి దేవత గుట్ట నుండి గుడికి ఆగమనం చేస్తుంది. 6 వ తేదీన సుంకు పండగ జరగనుండగా దేవుని దర్శనం జరుగుతుంది. 7 వ తేదీ జాతర చివరి రోజైన శనివారం తల్లి దేవత తిరిగి గుట్టకు చేరుకోవడంతో ఈ జాతర ముగిస్తుంది. ఈ వనదేవతల జాతరకు తెలంగాణ రాష్ట్రం నుండే కాక చత్తీస్గడ్ ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు ప్రజలు ఈ జాతర మహోత్సవంకి వచ్చి మొక్కలు చెల్లించుకోనున్నారు. కేవలం ఆదివాసీలే కాక కులాలకు మతాలకు అతీతంగా ప్రజలు ఈ జాతరకి వచ్చి మొక్కులు తీర్చుకుంటుంటారు. ఐదు రోజులపాటు జరిగే ఈ జాతర మహోత్సవములలో ఆదివాసి నృత్యాలు, ఆదివాసీ కళారూపాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు.





జాతరకు జాతర నిర్వాహక కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఇటీవలే భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు జాతర ఏర్పాట్లను పరిశీలించడానికి మారాయి గూడెం సందర్శించిన సందర్భంలో జాతర నిర్వాహకులు గ్రామస్తులు చేసిన విజ్ఞప్తులను స్వీకరించిన ఆయన వెంటనే స్పందించి 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి త్రాగునీటి వసతి కల్పించారు. భక్తులు సేద తీరేందుకు వీలుగా షెడ్లు ఏర్పాటు చేశారు. ఎల్ఈడి విద్యుత్ ప్లైట్లను ఏర్పాటు చేశారు. పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టడానికి అంతా సిద్ధం చేశారు.

# అంకిత భావంతో పనిచేయండి

## నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పదు

## సమావేశంలో డిఎంహెచ్‌వో తుకారం రాథోడ్



**చర్ల, ఫిబ్రవరి 2 (మనం న్యూస్) :** వైద్యులు, సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వహించి రోగులకు మెరుగైన వైద్య సేవలను అందజేయాలని, రోగుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ అన్నారు. సోమవారం కొయ్యూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొయ్యూరు, సత్యనారాయణపురం వైద్యశాలల వైద్యులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్య శాఖలో అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాలపై రివ్యూ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్వరాలు నమోదు అవుతున్న గ్రామాలలో ప్రతిరోజు ఇంటింటి సర్వే నిర్వహించి జరపీడితులను నమోదు చేయాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే నిర్వహించి గృహ సందర్శన చేపట్టాలని సూచించారు. డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించి గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. జ్వర పీడితుల నుండి తప్పనిసరిగా రక్త నమూనాలను సేకరించి ల్యాబ్ పరీక్షలకు పంపాలని అన్నారు. జ్వరం తగ్గే వరకు సంబంధిత వ్యక్తిని ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు. ఆశా కార్యకర్తలు డ్రైడే ఫ్రైడే కార్యక్రమం తప్పనిసరిగా ఫార్మేట్ ప్రకారం చేయాలని పేర్కొన్నారు. జ్వరం కేసు విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గర్భవతులను సాధారణ కాన్పు కొరకు ప్రోత్సహించి వారు ప్రభుత్వ వైద్యశాలలో కాన్పయ్యేలా చూడాలని సూచించారు. అనంతరం చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులకు సూచనలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ స్పందన, డిప్యూటీ డి అండ్ హెచ్ వో డాక్టర్ శ్రీధర్, సత్యనారాయణపురం వైద్యాధికారి దివ్యనయన, మొబైల్ వైద్యుడు సచిన్, హోమియో వైద్యురాలు పూజ, డి పి ఎన్ వో మోహన్, సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మారావు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలోనే చికిత్సలు పొందండి

## చెన్నాపురం వైద్యశిబిరంలో డాక్టర్ నగేష్ విజ్ఞప్తి



**చర్ల, ఫిబ్రవరి 2 (మనం న్యూస్) :** ప్రభుత్వ వైద్యశాలలలో అన్ని రకాల రోగాలకు చికిత్సలను అందించడంతో పాటు మందులు అందుబాటులో ఉన్నందున మండల ప్రజలు ప్రభుత్వ వైద్యశాలలోనూ చికిత్సలను పొందాలని సత్యనారాయణ లపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నగేష్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని మారుమూల అటవీ ప్రాంతమైన చెన్నాపురం గ్రామంలో డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించి ఆదివాసులకు మందులను పంపిణీ చేశారు. ముందుగా గ్రామంలోని ప్రతి ఇంటి కి సిబ్బంది వెళ్లి రాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించి జ్వరం పీడితులను గుర్తించే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి నీటి నిల్వలను తొలగించారు. జ్వరాలు వస్తే అశ్రద్ధ చేయకుండా వైద్యశాలకు రావాలని సూచించారు. అన్ని రకాల మందులతో పాటు రక్త పరీక్షలు అందుబాటులో ఉన్నందున ఈ అవకాశాన్ని ఆదివాసీలు ఉపయోగించుకోవాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాలతో పాటు గ్రామంలో మురుగు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిద్రించే సమయంలో తప్పనిసరిగా దోమతెరలను వినియోగించుకోవాలని కోరారు. కాచి చల్లార్చిన పరిశుభ్రమైన త్రాగునీటిని సేవించాలని తెలిపారు. గ్రామంలో నలుగురు జ్వర పీడితులను గుర్తించి ఆర్ డి టి మలేరియా పరీక్షలను చేశారు. వారికి మలేరియా లేదని నిర్ధారించి సాధారణ జ్వరానికి మందులను అందజేశారు. గర్భిణీ స్త్రీలను పరీక్షించి ఐరన్ పోలిక్ మాత్రలను అందజేశారు. సుఖప్రదమైన కాన్పు కొరకు వైద్యశాలకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో హెచ్ఈఓ బాబురావు, ఎం ఎల్ హెచ్ పి సంధ్య, హెల్త్ అసిస్టెంట్లు కవిత, సుబ్బారావు, వరప్రసాద్, ఆశా కార్యకర్త దేవి పాల్గొన్నారు.

# అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుపై సమావేశం

## అదేరోజు మాలల ఆత్మీయ సమ్మేళనం



**చర్ల, ఫిబ్రవరి 2 (మనం న్యూస్) :** మండల పరిధిలోని తేగడ వై జంక్షన్ వద్ద త్వరలో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీనివాస కళ్యాణం మండపంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర నాయకులు శ్రీ తడికల లాలయ్య అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తోటమల్ల రమణమూర్తి, ఎడెల్లి గణపతి మాట్లాడుతూ మండల మాల మహానాడు సీనియర్ నాయకులు తడికల లాలయ్య, కొంగూరు నరసింహారావు( రిటైర్డ్ ఉపాధ్యాయులు), కొంగూరు రమణారావు, దొడ్డ ప్రభుదాస్ మోతుకూరి వెంకటేశ్వర్లు, మండల గౌరవాధ్యక్షులు మోతుకూరి ప్రభాకర్ రావు సలహాలు సూచనలతో మండల పరిధిలోని తేగడ వై జంక్షన్ వద్ద అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇందుకు గాను విగ్రహావిష్కరణ కమిటీ, ఆహ్వాన కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలో జరగబోయే అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పలు జిల్లాల నాయకులు, జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన మాలమహానాడు నాయకులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ అనంతరం జిల్లా మాలల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్టు తెలిపారు. సమావేశంలో డివిజన్ నాయకులు నిట్ట అబ్బులు, రూంజా సుమన్, కొంగూరు సత్యనారాయణ, ఇప్పా ప్రభుదాసు, చీదరగడ్డ రవి, కొంగూరు శ్యామసుందర్, జెట్టి వెంకటేశ్వర్లు, తోకల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

మనం





# చర్ల

చర్ల మేజర్ పంచాయతీ - చర్ల మండలం

## వీరభద్రుని కళ్యాణానికి గోటి తలంబ్రాలు



**చర్ల, ఫిబ్రవరి 2 (మనం న్యూస్) :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ నెల 15, 16 తేదీలలో జరగనున్న తేగడలోని వీరభద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో వినియోగించేందుకు భక్తులు గోటి తలంబ్రాలను తయారు చేస్తున్నారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన భక్తులు కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. గుంటుపల్లి సరోజినీ, స్వాతి, శ్రీలత, కోరమ్మ, అమ్మాజీ, బట్టా శ్రీలక్ష్మి, భద్రకాళీ, సిరికొండ సమ్మక్క, గంటా భద్రకేళి, ఆధ్వర్యంలో దాన్యాన్ని గోటితో వలిచి తలంబ్రాలను తయారు చేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు శివరాత్రి రోజు కొత్తపల్లి గ్రామం నుండి తేగడకు తరలివచ్చే ప్రభ వద్ద ఒక్కోరోజు ఒక్కో ఇంటిలో గోటి తలంబ్రాలు వలిచే కార్యక్రమం చేపడుతున్నారు.

## మలేరియా ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరాలు



**చర్ల, ఫిబ్రవరి 2 (మనం న్యూస్) :** కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మలేరియా ప్రభావిత గ్రామాలైన వెంకట చెరువు, కందిపాడు, క్రాంతిపురం గ్రామాలలో సోమవారం వైద్య శిబిరాలను ఏర్పాటు చేసారు. వైద్య సిబ్బంది ఇంటి ఇంటికి తిరిగి ఇంటి పరిసరాలను పరిశీలించారు. వారానికి మించి ఉన్న నీటి నిల్వలను తొలగించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేసారు. దోమలు కుట్టకుండా దోమతెరలను కట్టుకోవాలని, జ్వరం సోకిన వెంటనే అశ్రద చేయకుండా ప్రాథమిక ఆరోగ్యకేంద్రంకు వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మారావు, హెల్త్ సూపర్వైజర్ రామ్ ప్రసాద్, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రామకృష్ణ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ గీత, తులసి, హెల్త్ అసిస్టెంట్స్ ధర్మారావు, నరసింహారావు, స్వరూప, అనుసూర్య, హైమావతి, సౌజన్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ఈశ్వరిని పరామర్శించిన టిజెఎఫ్ జర్నలిస్టుల బృందం



**ఖమ్మం, ఫిబ్రవరి 2(మనం న్యూస్):** అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మం నగరంలోని ప్రశాంతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దక్ష టీవీ జర్నలిస్ట్ వంగూరు ఈశ్వరిని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టి జే ఎఫ్ జర్నలిస్టుల ప్రతినిధి బృందం సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈశ్వరికి అందుతున్న వైద్య సేవల గురించి అక్కడి వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఈశ్వరి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఖమ్మం నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్ ఐదు వేల రూపాయల తన సొంత డబ్బులు ఆమెకు ఆర్థిక సహాయం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో టీ యూ డబ్ల్యూ జే (టీ జే ఎఫ్) జిల్లా కార్యదర్శి చిర్రా రవి , జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు,ప్రశాంతి హాస్పిటల్ వైద్యులు బసవయ్య చౌదరి, హాస్పిటల్ ఇన్చార్జి మధు, జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్ , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యాలమందల జగదీష్, కరిష అశోక్, నాయకులు సాయి కార్తీక్ , కళ్యాణ్ ,జిల్లా నాయకులు కె.వి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పి . పానకాలరావు, రేపాక యాదగిరి, సహాయ కార్యదర్శి ఉల్లోజు రమేష్, ప్రచార కార్యదర్శిలు నల్లమోతు శ్రీనివాస్ , కూరపాటి నరేష్, శేఖర్ ,పి. సతీష్ కుమార్ ఎస్ పి రావు, పాల్గొన్నారు.

మనం



# మణుగూరు

మణుగూరు మున్సిపాలిటీ - మణుగూరు మండలం - అశ్వాపురం

## గ్రేజ్ బాల్ టోర్నమెంట్ సీజన్-3 విజేత ముజ్జు లెవెన్

### బహుమతి ప్రదానం చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్



**మణుగూరు, ఫిబ్రవరి2 (మనం న్యూస్):** పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్టేడియం నందు జనవరి 22న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా లాంఛనంగా ప్రారంభం అయిన మణుగూరు క్రికెట్ కప్ గ్రేజ్ బాల్ టోర్నమెంట్ సీజన్ -3 లో మొత్తం తొమ్మిది జట్లు పోటీ పడగా సోమవారం ముజ్జు లెవెన్, సివిల్ లెవెన్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది..ఈ పోరు లో సివిల్ లెవెన్ జట్టు పై ముజ్జు లెవెన్ జట్టు 25 పరుగుల తేడాతో విజయం సాధించింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీరినాకీ నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తున్నది ఈ మధ్యకాలం లో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో పినపాక మండలంలో అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీలు కూడా దిగ్విజయంగా నిర్వహించారు. రాబోయే రోజుల్లో ఈ యొక్క మైదానం పూర్తిస్థాయిలో క్రికెట్ ఆటగాళ్లకు ఉపయోగపడే విధంగా వసతులు ఏర్పాటు చేయిస్తాం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి,పాయం ప్రవీణ్ ,సమితి సింగారం పంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు , కట్టుమల్లారం సర్పంచ్ జగిడి ప్రసాద్ , నీలకంటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కూచిపూడి బాబు,రామిరెడ్డి పాల్గొన్నారు.

## మల్లెలమడుగు పంచాయతీలోని పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



**అశ్వాపురం, ఫిబ్రవరి 2(మనం న్యూస్) :** మల్లెల మడుగు గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు నిధులు కేటాయించాలని కోరుతూ సోమవారం సర్పంచ్ మచ్చ నరసింహారావు ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం అందజేశారు. అందులో ప్రధానంగా నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం, అంతర్గత రోడ్లు, త్రాగు నీరు, డ్రైనేజీ తదితర అంశాలను పేర్కొన్నారు. సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గ్రామాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము పెద్ద రాఘవులు,ఆవుల రవి, మానాది వెంకన్న,గొడ్ల విజయ్ వున్నారు.

## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలి



**అశ్వాపురం, ఫిబ్రవరి 2(మనం న్యూస్):** ప్రభుత్వం అంగన్ వాడి కేంద్రాలకు సరఫరా చేసే పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని రామచంద్రాపురం సర్పంచ్ భూరెడ్డి స్వాతి అన్నారు. సోమవారం ఆమె రామచంద్రాపురంలోని అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణీలకు, బాలింతలకు కోడిగుడ్లు, బాలామృతం , పాల ప్యాకెట్లు అందజేశారు. అనంతరం చిన్నారులచే అక్షరాభ్యాసం చేపించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి సూపర్ వైజర్ ధనలక్ష్మి, అంగన్ వాడి టీచర్ సామ కరుణ, పంచాయతీ కార్యదర్శి షేక్ తౌఫిక్ పాషా, గర్భిణీలు బాలింతలు

## విద్యుత్ ఏడీ నూతన కార్యాలయం ప్రారంభం

### విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు,పరిపాలనా పనులు ఇకపై స్థానికంగానే పరిష్కారం

### పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, ఫిబ్రవరి2(మనం న్యూస్):** మణుగూరు మండలం గుట్ట మల్లారం పంచాయతీ పరిధిలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఎలక్ట్రికల్ ఏడీ కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని నూతన భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన విద్యుత్ సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఈ ఎలక్ట్రికల్ ఏడీ కార్యాలయం ప్రారంభం కావడం ద్వారా మణుగూరు మండలం తో పాటు పరిసర గ్రామాల ప్రజలకు విద్యుత్ సమస్యల పరిష్కారం మరింత సులభతరం అవుతుందని అన్నారు.విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు, పరిపాలనా పనులు ఇకపై స్థానికంగానే త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. అలాగే పినపాక నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతున్నాయని, మౌలిక సదుపాయాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెల్లడించారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా రహదారులు, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాల విస్తరణకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ నూతన ఎలక్ట్రికల్ ఏడీ కార్యాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందడంతో పాటు, విద్యుత్ శాఖ సిబ్బందికి కూడా సౌకర్యవంతమైన పని వాతావరణం ఏర్పడుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఎలక్ట్రిసిటీ) మహేందర్,డీఈ జీవన్ కుమార్,ఎస్ఏఓ శ్రీధర్,ఏడీఈ ఉమా మహేశ్వర్ రావు,ఏఏఓ సత్యనారాయణ,మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి,14 టైర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, బొగ్గు ముఠా అధ్యక్షులు రాంబాబు, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవ రావు,విప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు, గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత, కట్టు మల్లారం సర్పంచ్ జగిడి ప్రసాద్, లంక మల్లారం సర్పంచ్ పూణెం రమేష్, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, విప్పల సింగారం ఉపసర్పంచ్ గోరంట్ల కనకయ్య, వార్డు సభ్యులు కోలపిన్ని మానస, కృష్ణవేణి, సీనియర్ నాయకులు పోలమూరి రాజు, కుర్రం రవి, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురం తహశీల్దార్ గా ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ



**అశ్వాపురం, ఫిబ్రవరి 2(మనం న్యూస్) :** అశ్వాపురం తహశీల్దార్ గా ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ ఐఏఎస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ట్రైనింగ్ లో భాగంగా, ఐదు వారాలపాటు తహశీల్దారుగా విధులు నిర్వహించనున్న ఆయనకు ప్రస్తుత తహశీల్దార్ మణిధర్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ కు తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీ ల్దార్ మణిధర్, డిప్యూటీ తహశీల్దార్ రాజేశ్వర రావు, ఆర్ఐ లీలావతి, యూడీసీ కనకదుర్గ, జీ పీ ఓ లు, రెవెన్యూ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.


## సేవే లక్ష్యంగా గురిజాల గోపి అడుగులు

### ప్రగతి హాస్పిటల్స్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం

### నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**మణుగూరు, ఫిబ్రవరి 2(మనం న్యూస్):** మణుగూరు మండలంలోని నిరుపేద ప్రజలకు ఉచిత వైద్యం లక్ష్యంతో మెరుగైన వైద్య సేవలు అందించడానికి మానవత సేవా దృక్పథంతో ప్రతి ఒక్కరికి ఉచిత నాణ్యమైన వైద్యం అందించే దిశగా అడుగులు వేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశీస్సులతో మాజీ కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి ఆదరణతో పినపాక నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత పాయం వెంకటేశ్వర్లు సారథ్యంలో మణుగూరులో ప్రసిద్ధి చెందిన ప్రగతి హాస్పిటల్ డా ఎండీ మొహిద్దీన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురజాల గోపి ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మణుగూరు మండలం లోని ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని వినిగించుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి త్వరలో ప్రత్యేక సదుపాయాలు కల్పించడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయాల సంస్థల చైర్మన్ పసుపులేటి వీరబాబు ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి తాను ఎల్లవేళలా సహాయంగా తన వంతు కృషిని అందిస్తానని తెలియజేశారు.ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి పెనుగంచిప్రోలు తిరుపతమ్మ టెంపుల్ మాజీ చైర్మన్ నూతలపాటి చెన్నకేశవులు- రాణి దంపతులు ఉచిత మందుల



పంపిణీ చేపట్టారు.సోమవారం ఉచిత మెగా శిబిరం కార్యక్రమం లో సుమారు 150 మంది నిరుపేద ప్రజలకు ప్రగతి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు,పట్టణంలోని ప్రజా ప్రతినిధులు ఉచిత మెగా వైద్య శిబిరానికి సేవలందించడానికి రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, మహిళా సభ్యులు సీనియర్ నాయకురాలు ఎండీ షబానా, కోరి శ్యామల, కన్నాపురం వసంత, రెడ్డీబోయిన రేణుక, డేరంగుల సుజాత, కన్నాపురం శైలజ, సౌజన్య డాకూరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుఎండీ షరీఫ్, మాధవ రెడ్డి, చారి యువజన నాయకులు గురజాల సందీప్, గురజాల సాయి కుమార్ కిషన్ నాయక్, రామకృష్ణ, హేమంత్ నాయక్, హేమంత్ రెడ్డి, మహిళా నాయకులు ప్రగతి హాస్పిటల్ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# ఈ బయ్యారం సాయిబాబా ఆలయంలో ఘనంగా 13వ వార్షికోత్సవ వేడుకలు

## – బాబాను దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం



**కరకగూడెం, ఫిబ్రవరి 2(మనం న్యూస్):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఈ బయ్యారం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సాయిబాబా ఆలయంలో 13వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తుల సందడితో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో చేపట్టారు. పండితుల వేదమంత్రాల నడుమ నిర్వహించిన ఈ పూజలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి భజన కమిటీ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం ఘనంగా జరిగింది. భజనలతో ఆలయ ప్రాంగణం మార్మోగగా, భక్తులు తాళాలు, చప్పట్లతో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. భజన కార్యక్రమం అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 3,000 మందికి పైగా భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు గ్రామస్తులు, భక్తులు స్వచ్ఛందంగా సేవలందించారు.ఈ వేడుకల్లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆలయాలు సామాజిక ఐక్యతకు, ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రాలుగా నిలుస్తున్నాయని తెలిపారు.కార్యక్రమంలో ఆలయ పూజారి అంబటిపూడి ప్రసాద్ శర్మ ఆలయ ప్రాముఖ్యతను వివరించారు. సాయిబాబా బోధనలు మానవత్వం, సేవాభావం, సమానత్వాన్ని చాటుతున్నాయని, భక్తులు ఆ మార్గాన్ని అనుసరించాలని ఆయన సూచించారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు



# కాంగ్రెస్ పార్టీ నాయకులపై రేగా అనుచిత వ్యాఖ్యలు

## – మాజీ ఎమ్మెల్యే పై తగు చర్యలు చేపట్టాలి గుండాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు




**గుండాల,ఫిబ్రవరి 2(మనం న్యూస్** ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని సిట్ విచారన నిర్వహించిన సందర్భంగా పినపాక నియోజకవర్గం లో మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మణుగూరు పట్టణ కేంద్రంలో నల్ల జెండాలతో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ నాయకులను ఉదేశిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా వారు అధికారం లో కి వస్తే ఒక్కొక్కరి సంగతి చూస్తామని బెదిరించడం సరైన పద్దతి కాదని ఒక గౌరవ హోదా అనుభవించిన మీరు ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదని ఇది ప్రజాస్వామ్యం ఇక్కడ ప్రజల కోసం, ప్రజా అవసరాల కోసం, ప్రజా క్షేమం కోరే విధంగా నిరసన తెలిపే హక్కు ఎవరికైనా ఉంటుంది కానీ అది హద్దులో ఉండాలని పి ఎస్ ఆర్– పివిఆర్ యువసేన కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ ఎస్.కె తెలిపారు. ఈ సందర్బంగా వారు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ని ఆశ్రయించి మా కాంగ్రెస్ పార్టీ నాయకులపై హత్యా బెదిరింపులు చేస్తూ, అప్రజాస్వామిక వ్యాఖ్యలు చేసినటువంటి ఎక్స్ ఎమ్మెల్యే రేగా కాంతారావు పై చట్ట పరమైన చర్యలు చేపట్టి, మా కాంగ్రెస్ పార్టీ నాయకులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి గుండాల మండల ఏఎంసి డైరెక్టర్ ఊకే బుచ్చయ్య, సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య, మండల నాయకులు వాంకుడోత్ బీకోజీ, వాంకుడోత్ రమేష్, ఊకే బాబురావు, ఎస్.కె వాజీద్ పాషా, ఎస్.కె ఖాసీం, అరెం నర్సింహారావు, పల్లపు రాజేష్,నూనావత్ రవి, సనప రాంబాబు, బానోత్ నరేందర్, గడ్డం రాజేష్ నాయకులు పాల్గొన్నారు

# ఏజెన్సీలో చట్ట వ్యతిరేకంగా భూ క్రయ విక్రయాలు

## చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి ఆదివాసి సంక్షేమ పరిషత్ (ఎ. ఎస్.పి) డిమాండ్



**గుండాల,ఫిబ్రవరి 2(మనం న్యూస్):** ఆదివాసీ సంక్షేమ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కమిటీ గుండాల మండలం పర్యటన లో భాగంగా మండల నాయకులతో సమావేశం. మండల అధ్యక్షులు పూనెం రమణబాబు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నైతం బాలు మాట్లాడుతూ. ఏజెన్సీలో భూ బదలాయింపు 1/70 చట్టం ఉన్నాప్పటికీ మండలంలో మైదాన ప్రాంత గిరిజనేతరులు వలసలు విపరీతంగా వస్తు ఇక్కడ భూములు అధిక ధరలకు కొనుగోలు చేస్తూ ఇక్కడే వ్యాపారాలు నిర్వహిస్తున్న అధికార్లు చోద్యం చూస్తున్నారు తప్ప, వాళ్ళ మీద (ఎల్ టి ఆర్) కేసులు పెట్టి సుమోటో కేసుగా పరిగణంలోకి తీసుకోవాలి గిరిజనేతరులు కొన్న భూములు ప్రభుత్వం హస్తగతం చేసుకోవాలి అని డిమాండ్ చేశారు. వలస వాదులకు ఓటు హక్కు కల్పిస్తే స్థానిక ఆదివాసులు మైనరిటీలో ఉంటారు. చట్టాలు కోల్పోయే ప్రమాదం ఉండి అధికార్లు వలస వాదులపైన చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడి చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో, రాఘబోయినగూడెం సర్పంచ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఈసాల సురేష్. రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు. జిల్లా అధ్యక్షులు. వి సి. దొర.జిల్లా ఉపాధ్యక్షులు బట్టు కనకరాజు. మండల కార్యదర్శులు గోగ్గేలా సుధాకర్. జబ్బ సుదర్శన్.గోగ్గేలా శేఖర్, గోగ్గేలా సూర్యనారాయణ, ముత్తాపురం సర్పంచు కల్తీ రాద.బొర్ర కళ్యాణి, వీరభద్రం,మల్లయ్య, రామ నాదం,తదితరులు పాల్గొన్నారు



# పినపాక

పినపాక - కరకగూడెం - ఆళ్లపల్లి - గుండాల- బూర్గంపాడు

# మండల స్థాయి సీఎం కప్ క్రీడలు ప్రారంభం

## ప్రారంభించిన తహశీల్దార్ కాంతయ్య, ఎంఈఓ గడ్డం మంజుల



**కరకగూడెం, ఫిబ్రవరి 2(మనం న్యూస్):** కరకగూడెం మండలంలోని తాటిగూడెం క్రీడా మైదానంలో మండల స్థాయి క్రీడ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశిల్దార్ కాంతయ్య, సీఎం నోడల్ అధికారి ఎంఈఓ గడ్డం మంజుల మాట్లాడుతూ. గ్రామీణ క్రీడాకారులను ప్రతిభను వెలికిదీయడమే సీఎం కప్ నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం మండల స్థాయి జరిగిన సీనియర్ విభాగం వాలీబాల్ సమత్ మోతె క్లస్టర్ మొదటి బహుమతి,జూనియర్ విభాగం వాలీబాల్ బహుమతి చిరుమల్ల క్లస్టర్,కబడ్డీ విభాగంలో చిరుమల్ల క్లస్టర్ గెలుచుకున్నారు.కోకో విభాగంలో కరకగూడెం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు.గెలిచిన విజేతలకు బహుమతులు వారు అందజేశారు.క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అసెంబ్లీకి పంపించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నోబెల్ ఆఫీసర్ గడ్డం మంజుల, ఎంపీడీఓ దేవ వర కుమార్, ఎంపీవో మారుతీ, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు,సెక్రటరీలు,క్లస్టర్లు,సీనియర్ క్రీడాకారులు, పాల్గొన్నారు.

# శిఖం భూమి ఆక్రమణపై తహసీల్దార్ కు వినతి



**గుండాల,ఫిబ్రవరి 2(మనం న్యూస్):** అక్రమంగా ఆక్రమించుకున్న మోద్గులకుంట శిఖం భూములను తక్షణమే స్వాధీనపర్చుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.అనంతరం ఆదివాసీ హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ మోద్గులకుంట శిఖం భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని దీనిపై రెవిన్యూ యంత్రాంగం సర్వే నిర్వహించి ఆ ప్రభుత్వ భూమిని తక్షణమే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పూనెం శ్రీను, తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతా వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు వజ్జా ఎర్రయ్య, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వీసీ దొర తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యం





**అశ్వాపురం, ఫిబ్రవరి 2(మనం న్యూస్):** పరిపాలనలో గ్రామ ప్రజలంతా సమానమేనని, అంతా ఐకమత్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య అన్నారు. సోమవారం సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలోని ప్రధాన రహదారి వెంబడి వున్న వ్యాపార సముదాయాలను ఆక్రమించ కుండా, పాలకవర్గ సభ్యులతో వ్యాపారస్తులతో సమావేశాలు ఏర్పాటు చేసి, వారందరి సమక్షంలో హద్దులు ఏర్పాటు చేశారు. హద్దులు దాటి బయటకు వచ్చిన వారిని ఉపేక్షించేది లేదని, గ్రామపంచాయతీ పాలకవర్గం వ్యాపారస్తులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేశారు. హద్దులు దాటి బయట ఉన్న బోర్డులను జెసిబి సహాయంతో వ్యాపారస్తుల అనుమతితో తీసివేశారు. ఎన్నికల పొత్తులో భాగంగా బీఆర్ఎస్, సిపిఎం పార్టీ నాయకులు స్వచ్ఛందంగా గ్రామ ప్రజలకు నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజాప్రతినిధుల ఫోటోలతో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ బోర్డును తొలగించారు. సర్పంచ్ చర్యలను గ్రామస్తులంతా అభినందించారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న నెంబర్ వెంకట్

**- వరదయ్య కు 5000/-**
**- తేళ్ళురి కిరణ్ కు 4000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించిన నెంబర్ వెంకట్**



**కల్లూరు టౌన్, ఫిబ్రవరి 2 (మనం న్యూస్) :** మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ నందు 19వ వార్డుకు చెందిన వరదయ్య ఖమ్మం హాస్పిటల్ లో గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు అని తెలుసుకున్న నంబర్ వెంకట్ వారి కుటుంబానికి వైద్యనిమిత్తం 5000/- ఆర్థిక సాయం అందించారు.అదే వార్డునకు చెందిన తేళ్ళురి కిరణ్ సన్నాఫ్ మోహన్ రావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ప్రజాసేవకుడు నెంబర్ వెంకట్ ( కొత్తపల్లి వెంకటేశ్వర్లు ) వారి కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నెంబర్ వెంకట్ కిరణ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, తనవంతుగా రూ. 4,000/- ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవతా హృదయాన్ని చాటుకున్నారు."ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి నేను అండగా ఉంటాను. నా చేతనంత సహాయం చేయడానికి ఎప్పుడూ వెనకాడను"అని భరోసా కల్పించారు.ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలంటే మాటలు కాదు మనసు కావాలి. ఆ మనసు నెంబర్ వెంకట్‌దే అని శాంతినగర్ ప్రజలు అంటున్నారు. అనారోగ్యం, సమస్యలు, కష్టకాలంలో "నేనున్నాను" అంటూ ముందుకు వచ్చే వ్యక్తిగా నెంబర్ వెంకట్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది.తనకు ఉన్నదాంట్లో నలుగురికి సహాయపడాలనే సేవాభావం, దయాగుణం కలిగిన వ్యక్తిగా ఆయనను ప్రజలు ఆదరిస్తున్నారు. భవిష్యత్తులో ఒక బలమైన నాయకుడిగా ఎదిగి ప్రజలకు నిజమైన అండగా నిలుస్తాడన్న నమ్మకం శాంతినగర్ వాసుల్లో బలంగా ఉంది. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహాయ సహకారాలతో ఇప్పటివరకు ఎన్నో మంచి పనులు చేస్తూ, అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తున్న నెంబర్ వెంకట్‌కి ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఆయనకు అండగా ఉంటూ ఆయన రాజకీయ అభివృద్ధికి తోడ్పడుదామని శాంతినగర్ వాసులు కోరుకుంటున్నారు.

# వాసవి వనిత క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం



**మధిర, ఫిబ్రవరి 2 (మనం న్యూస్):** మధిర వనిత వాసవి క్లబ్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వాసవి క్లబ్ నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన దోసపాటి కళ్యాణికి మరియు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి క్లబ్ సభ్యులు తమ కుటుంబం వ్యక్తిగత వ్యాపారాల గురించే కాకుండా సమాజం గురిం చి కూడా ఆలోచన చేస్తారు. సేవా కార్యక్రమాలతో పాటుగా వ్యక్తిగతంగా ఇబ్బందులలో ఉన్న వారి గురించి కూడా ఆలోచన చేస్తూ సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. వాసవి క్లబ్ సభ్యులు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పేదలకు మహిళలకు కూడా సహాయ సహకార అందిస్తూ వీరంతా ముందుకు సాగుతున్నారు. మధిర వాసవి క్లబ్ నూతన కార్యవర్గానికి నా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. సేవా కార్యక్రమాలతో పాటుగా చదువుకుంటున్న విద్యార్థులకు ఉపయోగపడేలా స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించిన కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షిస్తున్నాను .విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించిన నైపుణ్యాలను అందించడం ద్వారా వారిని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలబెట్టి అవకాశం మీకు లభిస్తుంది.గృహిణులకు కూడా ఆర్థిక సాధికారత తీసుకువచ్చేలా కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నాను.

## జూపెడ గ్రామంలో నూతన సంత ఏర్పాటు

**కాకరవాయి గ్రామం సంతలో విస్తృత ప్రచారం చేస్తున్న గ్రామ సర్పంచ్ వానవాసం నరేందర్ రెడ్డి**

**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 2 ( మనం న్యూస్ )** తిరుమలాయపాలెం మండల పరిధిలోని జూపెడ గ్రామంలో గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతనంగా సంత ఏర్పాటు చేయబడింది. ఈ సంతను ప్రతి శుక్రవారం రోజున నిర్వహించనుండగా గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు తాజా కూరగాయలు, ఆకుకూరలు మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులోకి రానున్నాయి. మధ్యవర్తుల జోక్యం లేకుండా రైతులు తమ పంటలను నేరుగా విక్రయించే అవకాశం కల్పించడంతో రైతులకు న్యాయమైన ధర లభించనుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి నేతృత్వంలో ఈ నూతన సంత ఏర్పాటు చేయబడిందని పేర్కొన్నారు.



ఈ సంత ప్రారంభంతో స్థానిక రైతులకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు గ్రామ ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. గ్రామంలో నిత్యావసరాల కొనుగోలు సులభమవడంతో ప్రజలకు సమయం, ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి దిశగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రజలు హర్షాతిరేకాలతో స్వాగతిస్తూ సంతను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## పదో వార్డును అభివృద్ధి పథంలో నడిపించడమే నా లక్ష్యం: దేవజ్యోతి

**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 2 (మనం న్యూస్):** సత్తుపల్లి మున్సిపాలిటీ పదవ వార్డులోని మట్టా దేవజ్యోతి, స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఆశీస్సులతో, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థినిగా మాట్లాడుతూ, 10వ వార్డును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తానని తెలిపారు. పదో వార్డు కౌన్సిలర్‌గా తనకు సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని మట్టా దేవజ్యోతి కోరారు. అభివృద్ధిని ధ్యేయంగా, ప్రజా సమస్యల పరిష్కారాన్ని లక్ష్యంగా చేసుకుని పనిచేస్తానని, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె



విజ్ఞప్తి చేశారు. దేవజ్యోతికి చేయూతనిచ్చి అభివృద్ధిని సాధిద్దామని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఈ ప్రచారంలో , టి భాస్కర్ , జి వీరస్వామి , నవీన్ కు మార్ , ఎస్కే బాషా , శ్రీనివాసరావు , వై లింగన్న నాగు , శేఖర్ , శీను కందుకూరి , యోహాన్ కొత్తపల్లి , శ్రీకాంత్ పానేం పాల్గొన్నారు.

## రామారావుకు నివాళులర్పించిన బహుజన సేవాసమితి వ్యవస్థాపకులు బాలకృష్ణ..



**తల్లాడ, ఫిబ్రవరి 2 (మనం న్యూస్):** తల్లాడ మండలంలోని తెలగవరం గ్రామానికి చెందిన ఇలారపు రామారావు ఇటీవల మృతి చెందారు. ఆయన దశదినకర్మ సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేసి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జర్నలిస్టులు గొర్ల బాబురావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, గొర్ల రాంబాబు ఉన్నారు.

## గోపాలమిత్ర ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతం



**కల్లూరు టౌన్ ఫిబ్రవరి 2(మనం న్యూస్):** కల్లూరు మండలం పాయిపూర్ గ్రామంలో పశు సంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత గోపాలమిత్ర పశు వైద్య శిబిరమును గ్రామ సర్పంచ్ కోలేటి శ్రీనివాసరావు మరియు డాక్టర్ మమత ప్రారంభించారు.ఈ శిబిరంలోని 38 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స , 46 దూడలకు నట్టల నివారణ మందు త్రాగించడం జరిగిందని తెలిపారు. డాక్టర్ మమత మాట్లాడుతూ పశువులు యుక్త వయసుకు వచ్చిన తర్వాత మరియు ఈనిన మూడు నెలల తర్వాత విధిగా ప్రతి 21 రోజులులకు ఎదకు వస్తాయి. రైతులు ఎద లక్షణాలు గుర్తించి 12 గంటల తర్వాత ఎద సూది వేయించాలి. కట్టించిన మూడు నెలల తర్వాత చూడు పరీక్ష చేయించాలి. పశువులు సకాలంలో ఎదకు రాకపోయినా, చూడు నిలవక పోయిన పశు వైద్యాధికారిని సంప్రదించి చికిత్స చేయించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమములో మండల గోపాలమిత్రులు మాధవి, కృష్ణ ప్రసాద్, , విజయ్ కుమార్, అప్పారావు, వెంకటేశ్వర్లు మరియు రైతులు పాల్గొన్నారు

## అన్నారుగూడెంలో నర్సరీని ప్రారంభించిన సర్పంచ్ ప్రభాకర్..



**తల్లాడ, ఫిబ్రవరి 2 (మనం న్యూస్):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో సర్పంచ్ గొర్ల ప్రభాకర్ చేతుల మీదుగా నూతన నర్సరీని సోమవారం ప్రారంభించారు. పంచాయతీలో మొక్కలు పెంచే నేపథ్యంలో ఏర్పాటు చేసిన నర్సరీని ఆయన ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కె. వెంకటేశ్వర్లు,ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్, గుమస్తా రమేష్ ఉన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



**సత్తుపల్లి టౌన్ , ఫిబ్రవరి 2 ( మనం న్యూస్ ):** ఫిబ్రవరి 12వ తేదీన జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి. మధు కార్మిక వర్గాన్ని కోరారు. కార్మికులు, రైతులు, ఉద్యోగులు, ప్రజలంతా ఐక్యంగా నిలబడి తమ హక్కుల సాధన కోసం పోరాడాల్సిన అవసరం నేటి పరిస్థితుల్లో అత్యంత కీలకంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల కార్మిక వర్గాలు, రైతాంగం, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ధరల పెరుగుదల, నిరుద్యోగం, కార్మిక హక్కుల హరణ, రైతాంగ సమస్యలపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాలు ఈ సమ్మెలో భాగస్వాములై ఐక్య ఉద్యమాన్ని ముందుకు నడిపించాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొలిక పోగు సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

# సర్కార్ బడిని కాపాడుకుందాం...

- గ్రామ యువకుల వినూత్న కార్యక్రమం
- పాఠశాల అభివృద్ధికి పాఠశాలల పరిరక్షణ కమిటీ (పి పి సి)
- సంకల్పం సాధనే మా ధ్యేయం గా
- ప్రైవేట్ బడులు వద్దు... ప్రభుత్వ బడులే ముద్దు
- ప్రతి విద్యార్థి పోటీ పరీక్షకు సిద్ధం చేస్తున్నాం
- లక్ష్మీదేవిపల్లి మండలం మైలవరం గ్రామం
- యువకులపై అందిస్తున్న" మనం ప్రత్యేక కథనం

**లక్ష్మీదేవిపల్లి ఫిబ్రవరి 02 (మనం న్యూస్):** ఒక వస్తువు వెయ్యి రూపాయలు ఉండొచ్చు.. లక్ష.. లేదా.. కోట్లు కూడా ఉండొచ్చు.. అంత డబ్బుంటే కొనవచ్చు. కానీ.. జీవించే హక్కు విలువెంత? దానికి ఖరీదు కట్టొచ్చా.. ఎక్కడ దొరుకుతుంది.. ఎన్ని లక్షలు పెడితే వస్తుంది? ఈ ప్రశ్నకు సారస్వత ప్రపంచం ఇచ్చిన ఏకైక సమాధానం 'విద్య'. ఒక మనిషి జీవితంలో ఆత్మవిశ్వాసంతో జీవించే హక్కును సాధించాలంటే చదువుతోనే సాధ్యం అవుతుంది అని నిరూపిస్తోంది....అమ్మ లాంటి ప్రభుత్వ బడి. అమ్మా నాన్న కూలికి వెళితే అక్కున చేర్చుకుని విద్యా బుద్ధులు నేర్పిస్తున్న బడి. సమాజంలో ఎలా బతకాలో నేర్పే బడి. ఎదుటివారి కష్టాన్ని తన కష్టంగా భావించడం తన జీవనంలో భాగంగా చూడమన్న బడి. పెద్దలను గౌరవించండి. తల్లిదండ్రులను పూజించండి అని రోజూ ఓనమాలు దిద్దించిన బడి. ఇప్పుడు ఏదో పాడు ప్రపంచీకరణ వచ్చి అమ్మ బడి నేర్పాల్సిన దాన్ని సెల్ఫోన్ నేర్పుతుంది కానీ..ఆ రోజుల్లో ప్రభుత్వ బడే నేర్పేది.

**పాఠశాలల పరిరక్షణ కమిటీ (పిపి సి) ప్రత్యేక చొరవ...**

మనకు ఓనమాలు నేర్చిన వేర్పిన గురువులను గౌరవిస్తూ మన ప్రభుత్వ బడిని మనమే బ్రతికించుకోవాలంటూ ప్రచారం చేపట్టి అవగాహన కార్యక్రమాలను ఊరూరా విజయవంతంగా చేపట్టి ప్రతిరోజు క్రమం తప్పకుండా ఒక్కో విద్యార్థి ప్రతిరోజు పాఠశాలలకు వచ్చి స్వచ్ఛందంగా ఒక్క రూపాయి గళ్ళపెట్టెలో వేయాలని అదే డబ్బుతో మౌలిక సదుపాయాలు కల్పన చేపట్టడం వంటి కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహిస్తున్నారు. విద్య అందని ద్రాక్ష కాదని ఆ నినాదాన్ని మార్చుతూ అందుబాటులో అవకాశాల్ని అందుబుచ్చుకొని ఒక కమ్మనైన పండు అని నేర్పించుకోవాలని సంకల్పంతో ముందుకు పోతున్నారు ప్రభుత్వాలు ఉపాధ్యాయులు.

**ప్రైవేట్ బడులు వద్దు... ప్రభుత్వ బడులే ముద్దు**

సర్కార్ బడులు అంటే ప్రతి ఒక్కరికి గుర్తొచ్చేది నిరుపేదలు, మధ్యతరగతి వారే ఎక్కువగా ఉంటారు అనేది. అయితే ప్రస్తుతం పెద్దపెద్ద హోర్డింగ్లు, విస్తృత ప్రచారంతో అతి తక్కువ ధరకే నాణ్యమైన విద్యను అందిస్తున్నాము... ఇంగ్లీష్ మీడియం చదువులు చెప్పిస్తున్నాము అంటూ ప్రైవేటు యాజమాన్యాలు గ్రామాల్లో తిరుగుతూ సర్కార్ బడుల్లో వెళ్లే విద్యార్థులను లాక్కెళ్ళిపోతున్నారు. అయితే ప్రభుత్వం లక్షలు వెచ్చించి అన్ని గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలను నిర్మించింది. నిష్ణాతులైన ఉపాధ్యాయులను అందుబాటులోకి తెచ్చారు. ఉన్నవారిలో సగం మంది ప్రైవేట్ బడులకు వెళితే ఇక సర్కార్ బడుల్లో వచ్చేవారి సంఖ్య తగ్గిపోతుంది. ప్రభుత్వం కూడా పిల్లల సంఖ్య లేకపోవడంతో పాఠశాలలను మూసివేసి స్థాయికి చేరుకుంటుంది ఇది గ్రహించిన ఆ గ్రామ యువకులు సర్కార్ బడులు ముద్దు... ప్రైవేట్ బడులు వద్దు అంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సర్కార్బడుల్లోని నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ వారిపై ఆర్థిక భారం పడకుండా చూస్తున్నారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చొరవ చూపుతున్నారు . సర్కార్బడుల ప్రాముఖ్యతను వివరిస్తున్నారు ప్రభుత్వం ప్రతి ఏడాది రెండు జతల దుస్తులు ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలతో పాటు మధ్యాహ్న భోజనం కూడా అందిస్తోంది వీటన్నిటిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ పిల్లలందరూ ప్రభుత్వ బడుల్లో



చదువుకునేలా చొరవ చూపుతున్నారు.

**అనుకున్న సంకల్పం నెరవేరాలని యువత ముందడుగు...**

తాము అనుకున్న సంకల్పం నెరవేరాలని ఉద్దేశంతో గ్రామంలోని యువకులంతా ముందడుగు వేశారు. విద్య ఒక్కటే తమ తలరాతలను మారుస్తుందని, ఎవరైనా బడి ఈడు పిల్లలు బడికి పోకుండా ఉంటే తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ పాఠశాలకు వెళ్లేలా చూస్తున్నారు. అదేవిధంగా పాఠశాలకు సంబంధించిన అన్ని అవసరాలను గ్రామస్తుల తీరుస్తున్నారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఆలోచించకుండా సర్కార్ బడిని కాపాడుకుందాం అంటూ నడుంబిగించి ముందుకు సాగుతున్నారు జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అదే విధంగా పోటీ పరీక్షకు సిద్ధమయ్యే విద్యార్థులకు అవసరమైన వసతులను కల్పించడంతోపాటు వారు లక్ష్యసాధన దిశగా ఏ విధంగా పయనించాలో కూడా సూచనలు సలహాలు చేస్తున్నారు తమ వంతు సహాయంగా గ్రామస్తులందరూ కలిసి సర్కార్ బడిని కాపాడుకునేందుకు సకల ప్రయత్నాలు చేస్తున్నారు.

# ప్రాజెక్టుల భూసేకరణ పనులు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

8 కి.మీ. మేర పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. ఇందులో 367 ఎకరాలు ఎన్నెస్పీ, 71 ఎకరాలు ప్రభుత్వ అసైన్డ్ భూములున్నాయన్నారు. ఆక్రమణలకు గురయి చెరువులను గుర్తించి, తగుచర్యలు తీసుకోవాలన్నారు. ఫ్రూట్ మార్కెట్ ఫెన్సింగ్ చేయాలని, కేటాయించిన భూమిని సంరక్షించాలని అన్నారు. ఫ్రూట్ మార్కెట్ కు 2.35 ఎకరాల స్థలం కేటాయించినట్లు, నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించాలని తెలిపారు. 8 కోట్ల వ్యయంతో సింథటిక్ ట్రాక్ నిర్మాణం చేపట్టినట్లు కలెక్టర్ అన్నారు. మార్కింగ్ తో సహా అన్ని పనులు పూర్తిచేసి ఫిబ్రవరి 25 లోగా అందుబాటులోకి తేవాలన్నారు. ఫినిషింగ్ అద్భుతంగా ఉండాలని, నిర్వహణ పకడ్బందీగా చేయాలని అన్నారు. నీరు ఎక్కడ నిల్వకుండా, పడిన వర్షం నీరు పడ్డట్లే వెళ్లే విధంగా లెవల్స్ సరిగా వుండాలనారు. క్రికెట్ స్టేడియం 20 ఎకరాల్లో నిర్మిస్తున్నట్లు, ఫిబ్రవరి 10 కల్లా మంచి ఆర్కిటెక్చర్ తో డిజైన్ చేయించాలన్నారు. మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం కి ప్లాన్ చేయాలన్నారు. రూ. 249 కోట్లతో నగరంలో యూజీడి పనులు జరుగుతున్నట్టు కలెక్టర్ అన్నారు. 6.8 కి.మీ. మేర పైప్ లైన్ పనులు పూర్తయ్యాయన్నారు. చేపట్టిన 2 ఎస్టీపి లలో పుట్టకోట ఎస్టీపీ పనులు పురోగతిలో వుండగా, దంసలాపురం ఎస్టీపీ భూసేకరణ తుది దశలో ఉందన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో ప్రతిపాదిత పనుల్లో జూ మార్చికల్లా, ఎన్ఐసి భవనాలు జూన్ కల్లా పూర్తవుతాయని, మిగులు పనులన్నీ తుదిదశలో ఉన్నాయని అన్నారు. రోప్ వే పనుల్లో లోయర్ స్టేషన్ పనులు పురోగతిలో ఉన్నాయని కలెక్టర్ అన్నారు. 2 నెలల్లో లోయర్ స్టేషన్ పనులు పూర్తవుతాయని, అప్పర్ స్టేషన్ పనులు మార్చి నెలలో మొదలవుతాయని తెలిపారు. డిసెంబర్, 2026 లోగా ప్రాజెక్ట్ పనులన్నీ పూర్తవుతాయని అన్నారు. రోప్ వే కు సంబంధించి నెలవారీ కార్యాచరణ ప్రణాళిక సమర్పించామని అధికారులను ఆదేశించారు. చింతగుర్తి సర్వే నెం. 266 లో 505 ఎకరాలకు గాను 430 ఎకరాలకు ఎంజాయ్మెంట్ సర్వే పూర్తయినట్లు తెలిపారు. మిగులు సర్వే ను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ప్రతి మండలంలో 3 పెద్ద సర్వే నెంబర్లను ఎంపిక చేసి, సర్వే ప్రక్రియ పూర్తి చేసి, సరిహద్దులు ఫిక్స్ చేయాలన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులు 75 శాతం పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. స్లాబ్, బ్రిక్ పనులు సమాంతరంగా జరుగుతున్నట్టు ఆయన తెలిపారు. వచ్చే మే మాసాంతానికి నిర్మాణం పనులన్నీ పూర్తిచేయాలన్నారు. అంతర్గత రహదారులు, హాస్టళ్లకు ప్రహరీల నిర్మాణానికి, మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాకు ప్రతిపాదనలు సమర్పించలన్నారు. ఖమ్మం నియోజకవర్గ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం ఏప్రిల్, 2027 కల్లా పూర్తయ్యేలా కార్యాచరణ చెయ్యాలన్నారు. పనుల పురోగతికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలన్నారు. స్వామి నారాయణ్ స్కూల్ కు సంబంధించి ప్రహరీ పనులు పూర్తయి,,నిర్మాణ పనులు ప్రారంభం అయినట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి కావాల్సిన సహాయ సహకారాలను అందించాలని కలెక్టర్ అన్నారు. మోడల్ మిర్చి మార్కెట్ కు సంబంధించి 7 షెడ్లలో 5 షెడ్ల నిర్మాణం పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. ఎల్ఇడి బోర్డ్స్, వేయింగ్ బ్రిడ్జ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. సాఫ్ట్ వేర్ రూపకల్పన పనులన్నీ జూన్ కల్లా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి, మంజూరై ఇంకా ప్రారంభించని ఇండ్లకు లబ్ధిదారుని సంప్రదించి వెంటనే ప్రారంభించేలా చూడాలని, చేయని వారి ఇండ్లు రద్దు చేసి, ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో మంజూరైన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో పూర్తయి, లబ్ధిదారులకు అందించని వాటిపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. పురోగతిలో ఉన్న నిర్మాణాల విషయమై ఇంకనూ కావాల్సిన నిధుల గురించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల నుండి జిల్లా ప్రధాన ఆసుపత్రికి మంజూరైన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, తిరుమలాయపాలెం, కూసుమంచి ల లో 100 పడకల ఏరియా ఆసుపత్రులు, ముదిగొండ, ఎర్రుపాలెం లలో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మధిర ఏరియా ఆసుపత్రిలో అదనపు పనులు, చింతకాని, సత్తుపల్లి లలో నర్సింగ్ కళాశాల నిర్మాణం, వైరాలో 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణం పనులు వేగవంతం చేసి, అందుబాటులోకి తేవాలన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థలో విద్యుత్ వినియోగం తగ్గేలా నూతన మోటార్ లకు ప్రతిపాదనలు చేయాలన్నారు. నగర పరిధిలో ఏర్పాటుచేసిన డ్రిప్ లన్నీ పనిచేసే విధంగా చూడాలన్నారు. ఎనర్జీ ఆడిట్ చేపట్టాలన్నారు. వచ్చే వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు పనుల పురోగతిపై పర్యవేక్షణ చేస్తూ, నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్ ఈ లు వెంకటేశ్వర్లు, యాకుబ్, వెంకట్ రెడ్డి, రంజిత్, ఎస్డిసి రాజేశ్వరి, డిఈవో చైతన్య జైని, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎఫ్డీవో మంజుల, తహశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లు... పత్తా లేరు

(మొదటి పేజీ తరువాయి)

కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని, అది కాంగ్రెస్ మార్కు పాలన అని చెప్పారు.

**ముంపు కష్టాలకు 'రిటైనింగ్' చెక్!**

మాట ఇస్తే మడమ తిప్పే అలవాటు తనకు లేదన్నారు... జూన్ కల్లా కరకట్ట పూర్తి చేసి మీ ముంపు కష్టాలు తీర్చి తీరుతా అని మంత్రి మరోమారు హామీ ఇచ్చారు. రూ. 690 కోట్లతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ ఏదులాపురానికి రక్షణ కవచంలా మారుతుందని, రాజీవ్ గృహకల్ప ఇళ్లకు కొత్త హంగులు అద్దడంతో పాటు ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇచ్చే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో కలిపి సుమారు రూ.308 కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, ఏదులాపురాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పొంగులేటి పిలుపునిచ్చారు.

# తగ్గని రెబల్స్

(మొదటి పేజీ తరువాయి)

ఉంది. మంగళవారం ఎవరు ఉపసంహరించుకుంటారు, పార్టీ రెబల్గా బరిలో ఉంటారనేది తేలనుంది.

**పొత్తులు...చిత్తులు**

కాంగ్రెస్, సిపిఐ మధ్య పొత్తు విచ్చిన్నమైనట్లు తెలుస్తోంది. కొత్తగూడెంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తమ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించారు. టిడిపితో కలిసి వెళ్తున్నట్లు ప్రకటించారు. అయితే టిడిపి అభ్యర్థులకు బి పామ్ అందుతుందా లేదా అన్నది సందేహమే. ఆ పార్టీ అధిష్టానం పోటీ చేసేందుకు ఇంకా నిర్ణయించలేదు. మధిరలోనూ టిడిపి అభ్యర్థులు నామినేషన్లు వేశారు. బి ఫామ్ రాకుంటే స్వంతంత్రంగా పోటీ చేస్తారా, లేక మద్దతు తెలుపుతున్న గుర్తుపై పోటీ చేస్తారా అన్నది సందేహంగా ఉంది. అన్ని మున్సిపాలిటీల్లో మాత్రం బిజెపి ఒంటరిగా పోటీ చేస్తోంది. మధిర, వైరా, సత్తుపల్లిలో సిపిఎం , బిఆర్ఎస్ కలిపి పని చేస్తున్నాయి.